జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 16 సంచిక 33 విశాఖపట్నం | సోమవారం 25 సెప్టెంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00




## పొత్తుకు ప్రాబ్లమ్స్ ఏమైనా ఉన్నాయా..?

## లేదా ఎవరైనా అడ్డుతగులుతున్నారా?

అమరావతి: రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు వేదికగా జనసేన, టీడీపీ మధ్య పొడిచిన పొత్తు... ఎందుకోగాని మరో అడుగు పడలేదు. బాబు అరెస్టు సమయంలో హడావుడి చేసిన జనసేన అధ్యక్షుడు ఇప్పుడు సడన్‌గా సైలెంట్ అయిపోయారు. ఉమ్మడి కార్యాచరణ ప్రకటిస్తామని జైలు ముందు చెప్పారు, కాని పది రోజులైనా పవన్ కల్యాణ్ తరపు నుంచి ఉలుకు పలుకు లేదు. పొత్తుకు ప్రాబ్లమ్స్ ఏమైనా ఉన్నాయా? లేదా ఎవరైనా అడ్డుతగులుతున్నారా?చంద్రబాబు అరెస్టు, కోర్టుల్లో వరుస ఎదురుదెబ్బల తర్వాత ఏపీ రాజకీయాల్లో నెక్స్ట్ ఏం జరగబోతోందనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. చంద్రబాబు అరెస్టు విషయం తెలిసిన వెంటనే అత్యంత వేగంగా స్పందించిన వారిలో మొదటి వ్యక్తి పవన్ కల్యాణ్. ప్రత్యేక విమానంలో విజయవాడకు వచ్చేందుకు పోలీసులు అనుమతి నిరాకరించడం, రోడ్డు మార్గాన వస్తూ దారిలో నడిరోడ్డుపై పడుకొని నిరసన తెలపడం అంతా చకచకా జరిగిపోయాయి. ఆ తర్వాత రాజమండ్రి సెంట్రల్ జైలుకు బాలయ్య, లోకేష్‌తో కలిసి రావడం, బాబును కలిసి మద్దతు ప్రకటించడం, పొత్తు ప్రకటన చేయడం అన్ని నిర్ణయాలు జెట్ స్పీడ్‌లో జరిగిపోయాయి. టీడీపీ-జనసేన కలిసి ముందుకు సాగుతాయని పవన్ కల్యాణ్ ప్రకటించడం, ఆ వెంటనే పార్టీ కార్యాలయంలో ఆమోద ముద్ర వేయడం వెంటవెంటనే జరిగిపోయాయి. ఉమ్మడి కార్యాచరణ రూపకల్పన కోసం నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో ఒక కమిటీ ఏర్పాటు చేసినట్టుగా ప్రచారం జరిగింది. కాని, ఆ తర్వాత ఏమైందో ఏమో జనసేన కంప్లీట్ సైలెన్స్ మోడ్‌లోకి వెళ్లిపోయింది. రాజమండ్రి సెంట్రల్ జైల్ సాక్షిగా టీడీపీ- జనసేన మధ్య పొడిచిన పొత్తు పది రోజులైనా అడుగు ముందుకు పడకపోవడం ఇప్పుడు ఏపీలో చర్చానీయాంశంగా మారింది.రెండు పార్టీల నాయకులు కలిసి చర్చించింది లేదు. ఈ మధ్య కాలంలో పవన్ కల్యాణ్ కనిపించింది లేదు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు హాట్ హాట్‌గా ఉన్న సమయంలో పవన్ కల్యాణ్ సీన్‌లో లేకపోవడంపై చర్చ జోరుగా సాగుతోంది.

(మిగతా 2లో..)

# అక్టోబర్ 5 వరకు చంద్రబాబు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగింపు



రాజమండ్రి: చంద్రబాబు సీఐడీ కస్టడీపై ఆన్‌లైన్ ద్వారా విచారణ జరిగింది. చంద్రబాబును జడ్జి ముందు వర్చువల్‌గా హాజరుపరిచింది సీఐడీ. రిమాండ్ పొడిగింపుపై సీఐడీ వాదనలతో ఏకీభవించింది ఏసీబీ కోర్టు. అక్టోబర్ 5 వరకు చంద్రబాబు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగించింది. కాగా విచారణ సందర్భంగా న్యాయమూర్తి బాబును పలు ప్రశ్నలు అడిగారు. కస్టడీలో మిమ్మల్ని ఏమైనా ఇబ్బంది పెట్టారా.? వైద్య పరీక్షలు నిర్వహించారా అని అడిగినట్లు తెలిసింది. చంద్రబాబుకు అక్టోబర్ 5 వరకు రిమాండ్ పొడిగించారు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి. కస్టడీ, రిమాండ్ పొడిగించాలంటూ సీఐడీ పిటిషన్ వేయడంతో.. ఇరు వర్గాల వాదనలు విన్న జడ్జి మరో 11 రోజులు రిమాండ్ పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో రెండు రోజులు కస్టడీలో 30 అంశాల్లో 120కి పైగా ప్రశ్నలు సంధించారు సిఐడి అధికారులు. మొదటి రోజు 10 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు విచారణ చేశారు. ఇవాళ ఉదయం 9.30 నిమిషాలకే విచారణ ప్రారంభించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు లంచ్ బ్రేక్ ఇచ్చారు. తిరిగి 2 గంటలకు విచారణ చేపట్టి 5గంటల వరకు విచారించారు. రెండో రోజు కీలక అంశాలపై ప్రశ్నించిన సీఐడీ బృందం, కీలక సమాచారం సేకరించినట్లు సమాచారం. ప్రతి గంటకు ఐదు నిమిషాల బ్రేక్ సమయాల్లో లాయర్లతో చర్చించారు బాబు.

# పొత్తుతోనే పోరాటం..

## ఎత్తుల గురించి త్వరలో ప్రకటిస్తాం: నాగబాబు




తిరుపతి : వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కలిసి పోటీచేయడం ఖాయం. ఎవరు ఎన్ని సీట్లలో పోటీ చేస్తారు.. ఎవరు మాతో ఎవరు కలిస వస్తారు. అనే విషయాలను త్వరలోనే వెల్లడిస్తాం. ఇక సి ఏం అభ్యర్థి ఎవరనే విషయంలో ఎన్నికల తరువాత కలిసి చర్చించుకుని నిర్ణయించుకుంటాం. " అని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ వర్గాలతో నిర్వహించిన రెండు రోజుల ముఖాముఖీ కార్యక్రమం ముగిసిన నేపథ్యంలో ఆయన సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ అరాచక వైకాపా ప్రభుత్వాన్ని ఓడించడానికి భావ సారూప్యత కలిగిన వారితో కలిసి పోరాడాలని ముందే అనుకున్నా చంద్రబాబు ను అరెస్టు చేసిన తీరు చూసిన తరువాతనే తెలుగుదేశం పార్టీ తో కలిసి పోటీ చేయాలని తమ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయించారని గుర్తు చేసారు. చంద్రబాబు ను అక్రమంగా అరెస్టు చేసిన తీరు తో పవన్ తీసుకున్న నిర్ణయానికి తమ పార్టీ లో 99 శాతం మంది మద్దతు ఇస్తున్నారన్నారు. ఇతర కారణాలతో మద్దతు ఇవ్వని 1 శాతం గురించి పట్టించుకోబోమని స్పష్టం చేసారు. పొత్తు లో భాగంగా ఎవరికీ ఎన్ని సీట్లు, ఎవరు ఎక్కడ నుంచి పోటీ చేస్తారు.. బి జె పి పొత్తులో ఉంటుందా లేదా అని అడిగిన ప్రశ్నలన్నిటికీ త్వరలోనే జవాబులు లభిస్తాయని చెప్పారు. తిరుపతిలో పవన్ కళ్యాణ్ పోటీ చేస్తారా అనే ప్రశ్నకు కూడా త్వరలో తెలుస్తుంద న్నారు. అధికార పార్టీ లో లాగా కోట్ల రూపాయలు వెదజల్లి అక్రమాలతో గెలవాలని యత్నించే నాయకులు తమ పార్టీ కి లేకున్నా రాష్ట్ర భవిష్యత్తు గురించి ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే బలమైన కార్యకర్తలు ఉన్నారని, ప్రజలు వారిని గెలివించుకుంటారని నాగబాబు ధీమా వ్యక్తం చేసారు. త్వరలో రాయలసీమ లో వారాహి యాత్ర ఉంటుందని మరో ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

## నాలుగు రాష్ట్రాలు కాంగ్రెస్ ఖాతాలోనే..!



న్యూఢిల్లీ: ఈ ఏడాది చివర్లో జరుగనున్న నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికిప్పుడు చెప్పాల్సి వస్తే, తెలంగాణలో గెలిచే అవకాశం ఉందని, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో తప్పనిసరిగా గెలుస్తామని, రాజస్థాన్‌లోనూ గెలుపునకు చాలా దగ్గర్లో ఉన్నామని ఆదివారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ రాహుల్ చెప్పారు. ప్రజాసమస్యలను పక్కదారి పట్టించడం, కాంగ్రెస్ పార్టీ తమ వాదనను చెప్పుకునే అవకాశం ఇవ్వకపోవడం ద్వారా బీజేపీ గెలుస్తూ వచ్చిందని, కర్ణాటక ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఈ విషయాన్ని గ్రహించిందని చెప్పారు. ప్రజలతో నేరుగా మమేకం కావడానికే తాము భారత్ జోడో యాత్ర చేపట్టాల్సి వచ్చిందని, యాత్రను తప్పుదారి పట్టించాలని జాతీయ మీడియా, బీజేపీ ప్రయత్నం చేసినప్పటికీ ప్రజలను నేరుగా కలవడంతో వారి ప్రయత్నాలు ఫలించలేదని చెప్పారు. (మిగతా 2లో..)

## ఈ ఏడాది చార్‌ధామ్ యాత్రలో 200 మంది యాత్రికులు మృతి



డెహ్రాడూన్: ఈ ఏడాది చార్‌ధామ్ యాత్రలో ఇప్పటి వరకు 200 మంది యాత్రికులు మరణించారు. అనారోగ్య సమస్యలు, బండరాళ్లు పడటం వల్ల ఎక్కువ మంది చనిపోయినట్లు ఉత్తరాఖండ్ ప్రభుత్వం తెలిపింది. ఆ రాష్ట్ర ఎమర్జెన్సీ కంట్రోల్ సెంటర్ గణాంకాల ప్రకారం కేదార్‌నాథ్ ధామ్ మార్గంలో అత్యధికంగా 96 మరణాలు నమోదయ్యాయి. యమునోత్రి ధామ్‌లో 34, బద్రీనాథ్ ధామ్‌లో 33, గంగోత్రి ధామ్‌లో 29, హేమకుండ్ సాహిబ్‌లో ఏడుగురు, గౌముఖ్ ట్రెక్‌లో ఒకరు మరణించారు. ఆరోగ్య సమస్యలతో పాటు బండరాళ్లు పడటం వల్ల ఎక్కువ మంది చనిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకు చార్‌ధామ్ యాత్రకు సుమారు 42 లక్షల మంది, ప్రధానంగా కేదార్‌నాథ్ ధామ్‌కు 13.4 లక్షల మంది యాత్రికులు పోటెత్తినట్లు వెల్లడించారు. కాగా, ఉత్తరాఖండ్ ప్రభుత్వ గణాంకాల ప్రకారం గత ఏడాది సెప్టెంబర్ 11 వరకు 232 మంది యాత్రికులు మరణించారు. కేదార్‌నాథ్ ధామ్‌లో 111 మంది, బద్రీనాథ్ ధామ్‌లో 58 మంది, హేమకుండ్ సాహిబ్‌లో నలుగురు, గంగోత్రి ధామ్‌లో 15 మంది, యమునోత్రి ధామ్‌లో 44 మంది చనిపోయారు. గత ఏడాది చార్‌ధామ్ యాత్ర మొత్తంలో 300కుపైగా యాత్రికులు మరణించారు.

## తొమ్మిది వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించిన మోదీ




న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొమ్మిది వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆదివారంనాడు ప్రారంభించారు. రైల్వే ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పిస్తూ దేశవ్యాప్తంగా రైళ్లను అనుసంధానించే లక్ష్యంలో భాగంగా ఈ కొత్త రైళ్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రదాని పచ్చజెండా ఊపి ప్రారంభించారు.దేశంలోని 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలకు అనుగుణంగా వేగం, మౌలిక వసతుల కల్పనల సమతూకంతో ఈ రైళ్లను ప్రవేశపెడుతున్నట్టు ప్రధాని ఈ సందర్భంగా తెలిపారు. వందేభారత్ రైళ్ల పాపులారిటీ పెరుగుతోందని, ఒక కోటి 11 లక్షల మంది ప్రయాణికులు ఇప్పటికే ఈ రైళ్లలో ప్రయాణిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే 25 వందే భారత్ రైళ్లు నడుస్తున్నానని, (మిగతా 2లో..)





బోయిన్ పల్లి ఆశిష్ గార్డెన్ లో సత్యాన్వేషి రేఖా, నీలకంఠ రావు గార్ల ప్రథమ పుత్రిక అపర్ణ,సాయి గోవిందు ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన టి టి డి బోర్డు మాజీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు...

## తొమ్మిది వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించిన మోదీ

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు మరో 9 రైళ్లు ప్రవేశపెడుతున్నామని, దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకూ ఈ రైళ్లు అనుసంధానించే రోజు ఎంతో దూరంలో లేదని తెలిపారు."గత చాలా సంవత్సరాలుగా పలు రైల్వే స్టేషన్లు అభివృద్ధి కాలేదనే విషయం మన అందరికీ తెలుసు. ఆయా స్టేషన్ల అభివృద్ధి పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఆజాదీకీ అమృత్‌కాల్‌లో ఈ పనులు జరుగుతున్నాయి. వీటిని అమృత్ భారత్ స్టేషన్లుగా పిలుస్తున్నాం" ప్రధాని తెలిపారు. కాగా, కొత్తగా ప్రవేశపెట్టిన 9 రైళ్లు 11 రాష్ట్రాలను అనుసంధానిస్తూ రాకపోకలు సాగించనున్నాయి. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ద్వారా దేశవ్యాప్తంగా పర్యాటకరంగ అభివృద్ధి మోదీ ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.

కొత్త రైళ్లు ఇవే..

కొత్తగా ప్రవేశపెట్టిన తొమ్మిది రైళ్లలో ఉదయపూర్-జైపూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్, తిరునల్వేలి-మదురై-చెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్-బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్, విజయవాడ-చెన్నై (వయా రేణిగుంట) వందే భారత్ ఎక్స్‌ప్రెస్, పాట్నా-హౌరా వందే భారత్ ఎక్స్‌ప్రెస్, కాసరగాడ్-తిరునల్వేలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్, రూర్కెలా-భువనేశ్వర్-పూరి వందేభారత్ ఎక్స్‌ప్రెస్, రాంచీ-హౌరా వందేభారత్ ఎక్స్‌ప్రెస్, జామ్‌నగర్-అహ్మదాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి. ఇవి...రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, బీహార్, పశ్చిమబెంగాల్, కేరళ, ఒడిశా, జారా?ండ్, గుజరాత్ సహా 11 రాష్ట్రాల మధ్య నడుస్తాయి.

## నాలుగు రాష్ట్రాలు కాంగ్రెస్ ఖాతాలోనే..!

(మొదటి పేజీ తరువాయి)

బీఎస్పీ ఎంపీపై దాడి వెనుక పక్కా వ్యూహం..

కులగణన ఆలోచన నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకే బీజేపీ ఎంపీ రమేష్ బిధూడీ లోక్‌సభలో బీఎస్పీ ఎంపీ డానిష్ అలీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, ఇది బీజేపీ వ్యూహంలో భాగమేనని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. కేవలం కులగణన ఆలోచన నుంచి దారి మళ్లించేందుకు బిధూడి, నిశికాంత్ దూబే చేసిన ప్రయత్నాలను సభలో అంతా గమనించారని చెప్పారు.

'ఒక దేశం...ఒకే ఎన్నిక' ఎత్తుగడ కూడా ఇదే..

దేశంలో ప్రధానమైన అంశాలు అనేకం ఉన్నాయని, ఆరోగ్యం, సంపద మధ్య అసమతౌల్యం, తీవ్రమైన నిరుద్యోగం, దిగువ తరగతి కులాలు, ఓబీసీలు, గిరిజన తెగలను పట్టించుకోకపోవడం అనే పలు అంశాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ అంశాలపై బీజేపీ ఎలాంటి పట్టింపులేకుండా ఉందని చెప్పారు. ఈ సమస్యలన్నీ పక్కనపెట్టి 'ఒకదేశం.. ఒకే ఎన్నిక' అనే అంశాన్ని లేవనెత్తడం వెనుక బీజేపీ ఉద్దేశాలు తాము గ్రహించగలమని అన్నారు. అయితే బీజేపీ ఎత్తుగడలు సాగనీయమని తెలిపారు.

ఆర్థిక దాడులు చేశారు...

వ్యాపారవేత్తల నుంచి ఎలాంటి మద్దతు లేకుండా తమపై (కాంగ్రెస్ పార్టీ) ఆర్థిక దాడులు జరిపించారని రాహుల్ ఆరోపించారు. "ఇవాళ దేశంలోని ఏ వ్యాపారవేత్తనైనా అడగండి. ఒక విపక్ష పార్టీకి సపోర్ట్ చేస్తే వారికి ఏం జరిగిందో తెలుసుకోండి. విపక్ష పార్టీ కి ఒక చెక్ ఇవ్వాలని వారనుకుంటే ఏం జరిగిందో తెలుస్తుంది. మాపై ఆర్థిక దాడులు జరిగాయి, మీడియా దాడులు జరిగాయి. మేము ఇప్పుడు ఒక రాజకీయ పార్టీగా పోరాటం చేయడంలేదు. దేశం కోసం, ఐడియా ఆఫ్ ఇండియా కోసం పోరాడుతున్నాం. అందుకోసమే విపక్ష కూటమికి 'ఇండియా' అనే పేరు పెట్టుకున్నాం" అని రాహుల్ తెలిపారు.

# అడ్డంకులేంటి..?

(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ-జనసేన ఉమ్మడి కార్యాచరణకు బీజేపీ నుంచి ఏమైనా అడ్డంకులు ఏర్పడుతున్నాయా? జనసేన పార్టీలోనే కొందరు పొత్తును వ్యతిరేకిస్తున్నారా? రెండు పార్టీల మధ్య ఏం జరుగుతోందన్నది ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ బీజేపీ నుంచి స్పష్టమైన సంకేతాలు కారణంగానే పవన్ సైలెంట్ అయ్యారని ఒక వర్గం అంటోంది. కోర్టులో ఉన్న విషయాలపై అనవసరంగా స్పందిస్తే చట్టపరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండటంతో మౌనంగా ఉన్నారని మరో వర్గం చెప్తోంది. అరెస్టు భయంతోనే లోకేష్ ఢిల్లీలో ఉంటున్నారన్న ప్రచారం జరుగుతుండటంతో స్పందించేందుకు ఇది తగిన సమయం కాదనే ఆలోచనతో పవన్ సైలెంట్‌గా ఉన్నారనే మాటలు వినిపిస్తున్నాయి. చంద్రబాబు జైలు నుంచి బయటకు వస్తే ఉమ్మడి కార్యాచరణ మొదలవుతుందనే మాటలూ వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఈ సమయంలో పవన్ కల్యాణ్ ఎక్కడున్నారన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది. ఈ కీలక సమయంలో టీడీపీకి అండగా పవన్ కల్యాణ్ ఉంటే పాలిటిక్స్ మరో లెవల్‌లో ఉండేవనే మాటలు గట్టిగా వినిపిస్తున్నాయి.

# ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరిస్తున్న పోలీసులు

**తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరుఎమ్మెల్యే ఏలూరి**

**శాంతియుత నిరసనలపై అక్రమ కేసులు, పోలీసులకు సైతం ఇబ్బందు లు తప్పవని హెచ్చరిక**

**నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి విస్తృత పర్యటన**

**యద్దనపూడి, ఇంకొల్లు మండలాల్లో పలువురికి ఆత్మీయ పరామర్శ**

**ఇంకొల్లులో వర్షా ఛాయ్ కేఫ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**



పర్చూరు, సెప్టెంబర్ 24, ప్రజాపాలన : పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సాంబశివరావు ఆదివారం విస్తృతంగా పర్యటించారు. పలు రోడ్డు ప్రమాదాల్లో, అనారోగ్యంతో బాధపడుతున్న యద్దనపూడి, ఇంకొల్లు మండలాల్లోని, పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు.ఇటీవల మృతి చెందిన పలువురి నివాసాలకు వెళ్లి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఇంకొల్లులో నూతనంగా ఏర్పాటు చేసిన వర్షా చాయ్ కేఫ్ ను, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. పూనూరులో విస్తృతంగా పర్యటించిన ఆయన రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నా రు. ఇంకొల్లులో స్థానికులతో ముచ్చటించారు. సైడ్ డ్రైనేజీ, రోడ్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దుర్మార్గపు పాలనలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధికి తొలిప్రాధాన్యత ఇస్తామన్నారు. రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, నాలుగేళ్లుగా రోడ్ల మెయింటెనెన్స్ లేక పోవడంతో, రోడ్లు దారుణంగా ఉన్నాయన్నారు. రాజకీయ కక్ష సాధింపే పనిగా, వైసిపి ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. అక్రమ కేసులతో ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్న, ప్రభుత్వానికి బుద్ధి చెప్పక తప్పదన్నారు.

టిడిపి సానుభూతి పరులకు వినాయకుడి మండపాలకు, ర్యాలీలకు సైతం అనుమతి ఇవ్వకుండా, పోలీసులు పక్షపాత వైఖరి ప్రదర్శించారని ఆరోపించారు.అధినేత చంద్ర బాబు పై అక్రమ కేసులు బనాయించి, అరెస్ట చేసి రాక్షసానందం పొందుతున్నారన్నారు. ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా, పోలీసులు తీరు సరిగా లేదన్నారు. అధికార పార్టీకి అండగా ఉంటూ, ప్రతి పక్ష పార్టీల ను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. యాక్ట్ 30 పేరుతో, అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టులకు, నిరసనలపై సైతం, కేసులు నమోదు చేసి, అధికార పార్టీకి తొత్తులుగా మారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, పోలీసు వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం, ప్రతిపక్షం పై వేధింపులకు గురి చేయడమే పనిగా, పనిచేసేలా ఆదేశాలు జారీ చేస్తుందన్నారు. పర్చూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను, న్యాయపరంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. అధికార పార్టీకి అనుకూలంగా పని చేస్తూ, ప్రతిపక్ష పార్టీని ఇబ్బందులకు గురిచేస్తున్న, పోలీసులు సైతం భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయా కార్యక్రమాలలో ఎమ్మెల్యే ఏలూరి వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చంద్రునిపై ముద్రించబడని అశోక చిహ్నం..




చంద్రుని ఉపరితలంపై పరిశోధనలు జరిపి భూమికి ఎంతో ముఖ్యమైన సమాచారం అందజేసిన ప్రజ్ఞాన్ రోవర్‌కి ఒక ప్రత్యేకత ఉంది. దీని చక్రాలపై అశోక చిహ్నం (మూడు సింహాలు), ఇస్రో లోగోను ముద్రించారు. ఈ రోవర్ నడిచినప్పుడు.. చంద్రుని ఉపరితలంపై ఆ చిహ్నాల ముద్ర నిలిచిపోయేలా శాస్త్రవేత్తలు అలా డిజైన్ చేశారు. కానీ.. ప్రజ్ఞాన్ రోవర్ స్పష్టంగా వాటిని చంద్రునిపై ముద్రించలేకపోయింది. అయితే.. ఇది ఆందోళన కలిగించే విషయం కాదని, మంచి పరిణామమేనని ఇస్రో పేర్కొంది. దీని వల్ల.. చంద్రుని దక్షిణ ధ్రువంలోని నేల గురించి కొత్త అవగాహన కలిగిందని ఇస్రో తెలిపింది.ఈ విషయంపై ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ.. "చంద్రుని ఉపరితలంపై అశోక చిహ్నం, లోగో గుర్తులు అస్పష్టంగా ముద్రించబడటం.. సరికొత్త అవగాహనను ఇచ్చాయి. దక్షిణ ధ్రువంలోని నేల పూర్తిగా భిన్నమైనదని మాకు ముందే తెలుసు. అయితే.. ఇది ఎందుకు భిన్నమైనదో మేమిప్పుడు తెలుసుకోవాలి" అని అన్నారు. నిజానికి.. చంద్రుని దక్షిణ ధృవం.. అనేక భవిష్యత్ మిషన్ల లక్ష్యం. మట్టికి సంబంధించిన ఈ ఆవిష్కరణ.. చంద్రునిపై స్థావరాన్ని స్థాపించడానికి ముఖ్యమైనదని నిరూపించడానికి వీలుంటుంది. శివశక్తి పాయింట్ దగ్గర చంద్రుడి నేల గట్టిగా ఉంటుంది. అది అలా గట్టిగా ఉండటానికి గల కారణాలేంటో తెలుసుకోవడానికి శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు.ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఇంకా మాట్లాడుతూ.. ఎక్కడైతే ప్రజ్ఞాన్ రోవర్ నడిచిందో, అక్కడ మట్టి ముద్దగా ఉందన్నారు. దీనర్థం.. ఆ మట్టిని ఏదో బంధిస్తోందని అర్థం చేసుకోవచ్చని అన్నారు. అయితే.. మట్టిని బంధిస్తున్న ఈ వస్తువు ఏందో అధ్యయనం చేయాలన్నారు. ఇది 'లూనార్ సాయిల్ సిమ్యులెంట్' ద్వారా భూమిపై పరీక్షించబడిందన్నారు. కాగా.. అమెరికాకు చెందిన అపోలో మిషన్ల ద్వారా.. చంద్రునిపై సేకరించిన మట్టి నమూనాలను సరిపోల్చడానికి LSS రూపొందించబడింది. అపోలో మిషన్లు చంద్రుని భూమధ్యరేఖకు సమీపంలో ల్యాండ్ అయ్యాయి. ఇదిలావుండగా.. 2023 ఆగస్టు 23వ తేదీన భారతదేశం సరికొత్త చరిత్ర సృష్టించింది. భారత్ చేపట్టిన చంద్రయాన్-3 మిషన్ విజయవంతంగా సాఫ్ట్ ల్యాండింగ్ అయి.. చంద్రుడిపైకి వెళ్లిన నాలుగో దేశంగా నిలిచింది. అంతేకాదు.. దక్షిణ ధృవాన్ని చేరుకున్న తొలి దేశంగానూ భారత్ అవతరించింది. చంద్రునిపై ఈ మిషన్ కాలుమోపిన తర్వాత.. విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు తమ పరిశోధనలు జరిపి ఎంతో సమాచారాన్ని భూమికి పంపించాయి.

## వచ్చే వారం నుంచి తిరిగి నారా లోకేష్ యువగళం పాదయాత్ర



అమరావతి : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో నిలిపివేసిన యువగళం పాదయాత్రను ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వచ్చేవారం నుంచి ప్రారంభించనున్నారు. చంద్రబాబు అరెస్టుతో పాదయాత్ర నిలిచిన ఉమ్మడి తూ.గో. జిల్లా రాజోలు నియోజకవర్గం పొదలాడ నుంచే యువగళాన్ని తిరిగి ప్రారంభించనున్నారు. చంద్రబాబు అరెస్టు, తదనంతర పరిణామాలపై పార్టీ ముఖ్యనేతలతో లోకేష్ నేడు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా.. చంద్రబాబుపై అవినీతి మరక వేయలేకపోయారని ఈ సందర్భంగా నేతలు అభిప్రాయపడ్డారు. ప్రజలు, పార్టీ నేతలు చేపట్టిన నిరసన కార్యక్రమాలను ప్రభుత్వం పోలీసులతో అణిచివేయడం, కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. చంద్రబాబుపై అక్రమ కేసు విషయంలో ఢిల్లీలో న్యాయవాదులతో నిత్యం సంప్రదిస్తున్నట్లు లోకేష్ తెలిపారు. అటు లీగల్ ఫైట్ కొనసాగిస్తూ ఇటు యువగళంతో మళ్లీ రోడ్డెక్కాలని నిర్ణయించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, జగన్ రాజకీయ కక్ష సాధింపు గురించి మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు నాయకులంతా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కాగా, చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ మద్దతుగా నిలుస్తున్న వివిధ వర్గాలకు లోకేష్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం కార్యాలయానికైతే... నో ప్రాబ్లామ్



విశాఖపట్టణం, సెప్టెంబర్ 24 : దసరాకు విశాఖ నుంచి పరిపాలన చేస్తామని అందరూ సిద్ధమవ్వాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేబినెట్ భేటీలో మంత్రి వర్గ సహచరులకు చెప్పారు. అయితే ఈ విషయంపై అధికారికంగా మాత్రం ఐ అండ్ పీఆర్ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ స్పందించలేదు. ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటన చేస్తారని అన్నారు. అంటే దసరాకు విశాఖ రాజధాని తరలింపు ఇన్ సైడ్ న్యూస్ . కానీ వైసీపీ విశాఖ ఇంచార్జ్ వైవీ సబ్బారెడ్డి మాత్రం కార్యాలయాలు చూస్తున్నామని ప్రకటించారు. కానీ ఇక్కడే చాలా మందికి డౌట్ వస్తోంది. కార్యాలయాలు తరలింపు సాధ్యమేనా ? సుప్రీంకోర్టులో తేలకుండా ఎలా కార్యాలయాలు తరలిస్తారు ? రుషికొండలో జరుగుతున్న ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ నిర్మాణ పనుల్ని వేగవంతం చేశారు. ప్రస్తుతం ఇంటీరియర్ పనులు జరుగుతున్నాయి. మరో 15 రోజుల్లో ఈ పనులు పూర్తి కావచ్చు. నిర్మాణాలు పూర్తవడమే ఆలస్యం..ముఖ్యమంత్రి జగన్ విశాఖకు మకాం మార్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఇప్పటికే విశాఖలోని రుషికొండ చుట్టూ భద్రతా వలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. టూరిజం ప్రాజెక్టు చుట్టూ భారీ రక్షణ గోడను 10 అడుగుల ఎత్తులో దాదాపు 8.58 కోట్ల ఖర్చుతో నిర్మించనున్నారు. మరో 4.20 కోట్ల ఖర్చుతో గార్డెనింగ్ టెండర్లు పిలిచారు. ముఖ్యమంత్రి విశాఖ బదిలీ కార్యక్రమంలో భాగంగానే ఇటీవల విశాఖపట్నం పోలీస్ కమిషనరేట్‌ను అడిషనల్ డీజీ కేడర్‌కు అప్‌గ్రేడ్ చేసి రవిశంకర్ అయ్యన్నార్‌ను సీపీగా నియమించారు. శాంతి భద్రతల సమస్య రాకుండా ఈ ఏర్పాట్లు చేశారు. అంటే ముఖ్యమంత్రి జగన్ బదిలీ అయ్యేనాటికి లా అండ్ ఆర్డర్ ఏర్పాట్లు పూర్తి కానున్నాయి.అమరావతి రాజధాని కోసం రైతుల వద్ద తీసుకున్న భూములు, వారితో చేసుకున్న చట్టబద్ధమైన ఒప్పందాలను ఉల్లంఘించి రాజధానిని తరలించడం సాధ్యం కాదని హైకోర్టు చాలా స్పష్టంగా తీర్పు చెప్పింది. దీనిపై చట్టాలు కూడా చేసే అధికారం లేదని రిట్ ఆఫ్ మాండమస్ విధించింది. ఈ అంశంలో సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. ఇప్పుడు ప్రతివాదంలదరికీ నోటీసులు జారీ చేశారు. . వారి వాదనలు సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంటుంది. ఈ విచారణ డిసెంబర్‌లో ఉంటుంది. రాజధాని తరలింపు వద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పులోని అంశంపైనా స్టే తెచ్చుకుని.. తరలింపు కోసం సుప్రీంకోర్టు అనుమతి తీసుకుంటే ఏ సమస్యా లేకుండా తరలించుకోవచ్చు. లేకపోతే సాధ్యం కాదని న్యాయనిపుణులు చెబుతున్నారు.రాజధాని అనే విషయంలో రైతులు స్టేక్ హోల్డర్లు కాకపోతే అసలు వివాదం అయ్యేది కాదు. రాజధాని కోసం వారు భూముల్ని ఇచ్చారు. భూముల్ని ఇచ్చినందుకు వారికి కల్పిస్తామన్న ప్రయోజనాలు .. ఇస్తామన్న ప్లాట్లు.. భవిష్యత్‌పై నమ్మకం కల్పించాల్సి ఉంది. అలా కల్పించకపోతే చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి. ఈ రైతుల దగ్గర గతంలో ప్రభుత్వం భూసేకరణ చేసి ఉన్నాసమస్య ఉండేది కాదు. రైతులందరికీ నష్టపరిహారం చెల్లించేసి.. రాజధానిని తరలించేవారు. కానీ భూసమీకరణ చేశారు. అంటే రైతులకు రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదు. అభివృద్ధి ఫలాల్ని అందిస్తామన్నారు. ఇప్పుడు రాజధాని తరలిస్తే రైతులు అన్యాయమైపోతారు. ఇలా తమను సుప్రీంకోర్టు అన్యాయం చేస్తుందని రైతులు కూడా అనుకోవడం లేదు. అందుకే రాజధాని తరలించాలంటే ముందుగా రైతులకు న్యాయం చేయాల్సి ఉంటుంది. కానీ ఇది కూడా అంత తేలికగా జరగే విషయం కాదనేది నిపుణుల మాట. వ్యక్తిగతంగా సీఎం విశాఖ వెళ్లి క్యాంప్ ఆఫీస్ పెట్టకోవచ్చు. ఎలాంటి అభ్యంతరాలు ఉండవు. కానీ కార్యాలయాలు తరలించడం మాత్రం కష్టమన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## అత్యాధునిక వసతులతో జటాయు క్యారవాన్



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: దేశ నలుమూలల తిరిగేలా అన్ని వసతులతో కుటుంబ సౌకర్యాలు ఉండే విధంగా శ్రీ వెంకటేశ్వర మోటో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జటాయు క్యారవాన్ ని ప్రారంభించడం అభినందనీయమని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు.సినీ, సీరియల్, షార్ట్ ఫిలిం నిర్మాణాలకు సంబంధించి వినియోగించే జటాయు క్యారవాన్ ను వన్ టౌన్ గాంధీజీ హై స్కూల్ ప్రాంగణంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాన్ లాంఛనంగా ప్రారంభించారు.ప్రతి మనిషికి అవసరమయ్యేవన్నీ ఈ క్యారవాన్ లో ఉన్నాయని, సెలబ్రిటీలు ఎలా బయటకు వెళ్తారో ఇప్పుడు ప్రతి కుటుంబం కూడా ఈ క్యారవాన్ ను ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు. క్యారవాన్ నిర్మాహకులు వంశీ, వక్కలగడ్డ నాగ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిగా క్యారవాన్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ క్యారవ్యాన్ లో బెడ్ రూమ్,లివింగ్ రూమ్, కిచెన్, బాత్రూం, ఫ్రిడ్జ్ తో పాటు ఇండోర్ గేమ్ అవుట్డోర్ గేమ్స్ అవుట్డోర్ ప్రొజెక్టర్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చటర్జీ, మైలవరపు మాధురి లావణ్య, నిర్వాహకులు పరిమి సునీల్ కుమార్ కొరిపాకుల వినయ్ కుమార్, నటరాజ్ శేఖర్ సురేంద్రరావు, శ్రీనివాసరావు, సుబ్బారావు, మురళి, భాస్కర్ పాల్గొన్నారు.

## బరోసా లిటిల్ హగ్స్ బాలల సంరక్షణ కేంద్రంలో ఉన్న ఐదేళ్ల పిల్లవాడిని దత్తత తీసుకున్న గంట శ్రీనివాసరావు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 24:విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం జి. తాళ్ళవలసలో గల భరోసా లిటిల్ హగ్స్ బాలల సంరక్షణ కేంద్రంలో ఉన్న పిల్లలకు గౌరవనీయులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారు నార్త్ టిడిపి శాసనసభ్యులు వారి సతీమణి గంటా శారదమ్మ గారు కుమారుడు గంటా రవితేజ గారు మంచి మనసుతో పిల్లలకు భోజనం నూతన వస్త్రాలు స్పోర్ట్స్ షూ ఏర్పాటు చేశారు అదేవిధంగా ఆశ్రమంలో ఉన్న పిల్లలలో ఒకరైన శంకర్ 5 ఏళ్ల పిల్లవాడిని దత్తత తీసుకొని ఆ అబ్బాయికి ఉద్యోగం వచ్చినంత వరకు బాధ్యత మాది అని భరోసా ఇచ్చారు ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న వెంపాడ వెల్ఫిర్ సొసైటీ శ్రీనివాస్ రెడ్డిని అభినందిస్తూ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మీలాంటి సహాయ సహకారాలు అందిస్తున్న వారు ఉన్నంతవరకు మా వంటి స్వచ్ఛంద సంస్థలకు ఎటువంటి డొకా ఉండదని మీరు ఇలాంటి సహకారం ఇంకా చేస్తే ముందు ముందు మరిన్ని సేవలు చేస్తూ నా జీవితానికి సమాజానికి అంకితం చేస్తారని పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా వినాయక చవితి వేడుకలు




ప్రజాపాలన ,(ఎన్ఆర్ పురం-ప్రతినిధి): ఎన్ఆర్ పురం మండలంలో మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని పెద్ద తయ్యూరు యూత్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా గ్రామ నడివీధిలో భారీ వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పండ్లు స్వీట్లు స్వామివారికి సమర్పించి ఏడు రోజులు పాటు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం వినాయక విగ్రహాన్ని గ్రామ పొలిమేరలో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. స్వామివారి వారిని మేళ తాళాల మధ్య యువకులు డాన్స్ చేస్తూ కేరింతలతో ఉత్సాహంగా వినాయక స్వామి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మనీ ,రమేష్ తులసిమని ,సుబ్రహ్మణ్యం, యూత్ వెంకటేష్, దేవరాజ్ ,వినాయక రాజ్ కుమార్, నరేష్ , పరంధాం, సురేష్ , బేబీ రాజ్, సతీష్, పార్తిబాన్, సిద్దు, సుధాకర్, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 7వ రోజు శ్రీ నవనీత గణపతిగా స్వామి వారి దర్శనం



గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విగ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఆదివారం గణపతి నవరాత్రి మహోత్సవాల భాగంగా 7వ రోజు శ్రీ నవనీత గణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్, దేవస్థాన ఇఓ ప్రసాద్, సహాయకులు శ్రీనివానరావు, కమిటీ సభ్యులు బంటుమిల్లి సూర్యనారాయణరావు, బొర్రా రవికుమార్, సిద్దాబత్తుల నీలవేణి, భారతి, రాధిక, తాత రజనీకుమారి, వేదపండితులు పాల్గొన్నారు.

## రచయితలతో మమేకం కావడం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గా సంతోషాన్ని కలిగిస్తోంది: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు





గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి : సమాజాన్ని వినూత్న కోణంలో చూసే కవులు రచయితలతో, వారు నిర్వహించే సభల్లో నేను కూడా మమేకం కావడానికి దోహదపడుతున్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ పదవికి, ఆ పదవి నాకిచ్చిన ముఖ్యమంత్రికి నేనెప్పుడూ కృతజ్ఞత కలిగి వుంటానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. ఆదివారం ఉదయం గుంటూరు బ్రాడీపేట సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో నవ్యాంధ్ర రచయితల సంఘం గుంటూరుజిల్లా శాఖ - బాపు రమణ బాలు కళాపీఠం నిర్వహించిన కవిమిత్రుల సంగమం-కవి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ- కవులు, రచయితల్నే కాదు విద్యార్థుల్ని, వారి తల్లిదండ్రుల్ని కూడా గ్రంథాలయానికి రప్పించేందుకు గ్రంథాలయ వ్యవస్థలో కొత్త కొత్త ప్రణాళికలతో ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోట లీలాకృష్ణ రచించిన 'బ్రతుకు బాణీలు' నానీల పుస్తకాన్ని ఓయస్ డి టు చీఫ్ విప్ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, సుప్రసిద్ధ రచయిత డా.ఎం.ప్రభాకర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ- ఆధునిక సాహిత్యంలో గొప్ప ప్రక్రియగా పేరొందిన 'నానీ'లవెంట పడుతున్న 'గోపీ'లోలుర లిస్టులో లీలాకృష్ణ చేరిపోయారన్నారు.సభకు అధ్యక్షత వహించిన బాపు రమణ బాలు కళాపీఠం వ్యవస్థాపకులు డా రమణ యశస్వి మాట్లాడుతూ తొలి పుస్తకంగా నానీలను ప్రచురించిన లీలాకృష్ణను అభినందించారు.నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ మాట్లాడుతూ కొత్త కవుల్ని ప్రోత్సహించి, సమాజంలో వారికొక ఉన్నత స్థానాన్ని కల్పించాలనే గొప్ప లక్ష్యంతో ప్రతీ నెలా కవిమిత్రుల సంగమం- కవిసమ్మేళనం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.సీనియర్ జర్నలిస్ట్, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు ముఖ్య అతిథిని సత్కరించారు.

## 25న సఫాయి కార్మికులకు సత్కారం

### స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎం.డి గంధం చంద్రుడు

ప్రజాపాలన, స్పెషల్ కరస్పాండెంట్ : పట్టణాలు, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల సేవలు వెలకట్టలేనివి. పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి చేస్తున్న సేవలు అమోఘం. వారు చేస్తున్న సేవలకు గుర్తింపు లభించనుంది. గ్రామాలను, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతున్న అదృశ్య యోధులైన పారిశుద్ధ్య కార్మికులనుసత్కరించడం పట్ల స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు సంతోషం వ్యక్తం చేశారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పురపాలక పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరించనున్నట్టు ఆయన తెలిపారు.సెప్టెంబర్ 25న తాడేపల్లిలోని పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో ప్రతి జిల్లా నుండి ఎంపిక చేసిన ఇరువురు సఫాయి కార్మికులతోబాటు పురపాలక పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించి లక్షజనాభా పైనున్న 32 పురపాలకసంఘాలు, నగరపాలక సంస్థల నుంచి ఒక్కొక్కరిని సన్మానిస్తారని గంధంచంద్రుడు తెలియజేశారు. మన పల్లెలు, పట్టణాలు పరిశుభ్రంగా పరిడవిల్లుతూ ఉన్నాయంటే అందుకు కారణం పారిశుద్ధ్య కార్మికులని ఆయన కొనియాడారు.నిరంతరం తమను, తమ కుటుంబమును పట్టించుకోకుండా, తమ విధులకు ప్రాధాన్యం ఇస్తూ, మనందరికి పరిశుభ్రమైన వాతావరణం, ఆరోగ్యకర పరిస్థితులు కల్పిస్తున్న పారిశుద్ధ కార్మికులు నిజంగా కనిపించే దేవతలు, వారిని గౌరవించడం, వారికి రక్షణ కల్పించడం మనందరి బాధ్యతఅని గంధం చంద్రుడు ఉద్ఘాటించారు. రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్, పట్టణాభివృద్ధిశాఖ కమిషనర్ పి కోటేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ గంధం చంద్రుడు, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఎ. సూర్యకుమారి సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు విజయకృష్ణన్, ఎస్సీ కార్పొరేషన్ ఎండి ఎస్. చిన్న రాముడు విజయవాడ, గుంటూరు నగరపాలక సంస్థల కమిషనర్లు స్వాప్నిదినకర్, కీర్తి చేకూరి, పట్టణాభివృద్ధి శాఖ, పంచాయితీరాజ్ శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని సఫాయి కార్మికులను సత్కరిస్తారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 24:విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం ఐంది అని ఈ రోజు 24/9/23 ఆదివారం భీమిలి పోలీస్ వారు తెలియజేశారు దిని నిమిత్తం స్టేషన్ లో పిర్యాదు చేసిన వ్యక్తి కొయ్య రామక్రిష్ణ రెడ్డి %వా/రా% లేటు యల్లయ ములకుద్దు గ్రామం,ఐతే ఉదయం తొమ్మిది తొమ్మిదిన్నరగంటల సమయంలో గిస్తని నది ముల్లపోధల్లో ఉండటం గుర్తించి భీమిలి పోలీస్ స్టేషన్లో పిర్యాదు ఇవ్వడం జరిగింది దిని నిమిత్తం భీమిలి పోలీస్ వారు దర్యాప్తు చేస్తున్నారు

## 12వ రోజు టిడిపిచే రిలే నిరాహార దీక్షలు

### చంద్రబాబుపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలి: మాజీ ఎమ్మెల్యే రావి




గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై పెట్టిన ఆక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో 12వ రోజు రిలే నిరహరదీక్షలను ఐటిడిపి అధ్వర్యంలో నిర్వహించారు. దీక్షలు చేస్తున్న నాయకులకు పట్టణా, రూరల్, నందివాడ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు వాసే మురళీ, దానేటి సన్యాసిరావులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే రావి మాట్లాడుతూ చంద్రబాబును విడుదల చేయకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాకరాల సురేష్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు షయ్యద్ జబీన్, సింగవరపు ప్రభాకర్, షేక్ జానీషరీఫ్, రెడ్డి షణ్ముఖ, కంచర్ల సుధాకార్, మచిలీపట్నం పార్లమెంట్ ఐటిడిపి అధ్యక్షులు ఉప్పలపాటి ప్రవీణ్, గుడివాడ నియోజకవర్గం అధ్యక్షులు సూరపనేని మహేష్, సభ్యులు చలమలశెట్టి వాసు, కూచిపూడి అజిత్, వీర్ల శివ, తోకల క్రాంతి, మేక అనిల్, మహమ్మద్ ఇషాక్, అందుగుల సతీష్, నిమ్మగడ్డ శశికళ, కైలే.రంజిత్, కాకోల్లు సుందరరావు, సాయిరాం, రావి పార్థసారధి, బంటు .ఆనంద్‌బాబు, మండేపూడి కోటేశ్వరరావు, అప్పికట్ల సమీర్, పసలపూడి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 12వ రోజు కొనసాగిన దీక్షలు



చీరాల, సెప్టెంబర్ 24, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్, రిమాండ్‌లను నిర సిస్తూ, టిడిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి ఎం.ఎం.కొండయ్య ఆధ్వర్యంలో, గత 12 రోజులుగా, రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. 12వ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో, రాష్ట్ర కార్యదర్శిలు పిల్లి మాణిక్యాలరావు, నాతాని ఉమామహేశ్వరరావు, షేక్ యాసిన్, గుద్దంటి.చంద్రమౌళి, నాసిక.వీరభద్రయ్య, బొగ్గుల పార్థసారథి, గజవల్లి శ్రీనివాసరావు, గంజి పురుషోత్తం, చింతా రామకృష్ణారావు (రాము), గుత్తి వీరప్రసాద్, డేటా నాగేశ్వరరావు, శ్రీరాంరమేష్, బోగి అనీల్‌కుమార్, ఉసురుపాటి సురేష్, పోతుగంటి రామాంజనేయులు, కోండ్రు రత్న బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పట్టణ, గ్రామ పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. 12వ రోజు రిలే నిరాహార దీక్షలను గోనబోయినఏడుకొండలు, దుడ్డు అంకమ్మరావు, మంచాల రామిరెడ్డి, అయ్యర్ మోహన కృష్ణ, రవితేజ, కొమ్మనబోయిన రజిని, నక్క ల వెంకటేశ్వర్లు, వడ్లమూడి సాయి, పొట్టేటి రాజేశ్వరి, పలగర్ల శ్రావణ్, కీర్తి ప్రసాద్, నరాల తిరుపతిరాయుడు, నందం లావణ్య, కోటి మోహ న్ కృష్ణ, కౌతరపు నాగేశ్వరి, బిట్ర చైతన్య, గంజి పురుషోత్తం, వడ్లమూడి వెంక టేశ్వరరావు చేపట్టారు.

## బిజేపిని గద్దె దించితేనే..దేశాభివృద్ధి సాధ్యం

### ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు అనిల్ బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపు



చీరాల, సెప్టెంబర్ 24, ప్రజాపాలన : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వల్ల, దేశం అంధకారంలో ఉందని, మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగ నంపితేనే, దేశానికి మంచిరోజులు వస్తాయని, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు అనిల్ అన్నారు. చీరాలలోని సిఐటియు కార్యాలయంలో, ప్రజానాట్యమండలి బాపట్లజిల్లా సమావేశం,కో-కన్వీనర్ పి.కిరణ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్య క్షులు అనిల్ మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం ప్రజలపైన మోయలేని భారాలు మోపుతూ, మతాల పేరుతో ప్రజలమధ్య విద్వేషాలు రెచ్చ గొడు తుందని ఆరోపించారు. చాప కింద నీరులా బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ను అనుసరిస్తుందని, ఆర్ఎస్ఎస్ విధానం వలన ప్రజలలో కుల, మత, ప్రాంతీయత ల మధ్య చిచ్చుపెట్టి చోద్యం చూస్తుందన్నారు.విభజించు పాలించు పద్ధతిలో పరిపాలన కొనసాగిస్తున్న,బిజెపిని గద్దె నుంచి దింపి ఇంటికి సాగనంపేలా, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, త్వరలో రాష్ట్ర బస్సు యాత్రను నిర్వహించడం జరుగుతుందని, దానిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ యాత్ర సందర్భంగా అక్టోబర్ 4 నుండి 8 తేదీ వరకు తాడేపల్లి, వడ్డేశ్వరం సుందరయ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో, శిక్షణ శిబిరం జరుగుతుందని,ఈ యాత్రలో కవులు,కళాకారులు అధికసంఖ్యలో పాల్గొని, యాత్రను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో మరుగునపడిన కళలను వెలికితీసి, మానవతా విలువలను కాపాడాలని, జానపద కళలను బతికించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లాకమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్, ప్రజా నాట్య మండలి బాపట్ల జిల్లా కన్వీనర్ బొనిగల సుబ్బారావు, జిల్లా నాయకులు నాగరాజు, అయ్యప్పరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**సోమవారం 25, సెప్టెంబరు 2023**

# భవనం కాదు.. చర్చల తీరు మారాలి

నూతన పార్లమెంటు భవనంలో సభా కార్యకలాపాల ప్రారంభోత్సవ వేడుక అట్టహాసంగా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన జరగటం చూశాం. ఈ భవనానికి భూమి పూజ, భవనాన్ని జాతికి అంకితం చేయటం, ఆ తదుపరి లాంఛనంగా సమావేశాలు నిర్వహించడం వరకు జరిగిన ఏ వేడుకలోనూ రాష్ట్రపతి ప్రస్తావన లేకపోవటం చూశాం. ఈ వ్యవహారం వివాదమైన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ఇదే వేదిక మీద మనం గతంలో కూడా చర్చించుకున్నాం. పాత భవనానికి వీడ్కోలు పలుకుతూ సెంట్రల్ హాల్లో రెండు సభలు కలవటం, ఆ సమావేశంలో ప్రధాని, ఇతర నేతలు ప్రసంగించటం చూశాం. రాష్ట్రపతి లేకుండా ఇరు సభలు సమావేశమవటం మన పార్లమెంటరీ సంప్రదాయం కాదుబీ విదేశీ ప్రధానమంత్రులు పార్లమెంటు సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తే తప్ప. పార్లమెంటు ప్రాంగణంలో ప్రధానమంత్రికి ప్రత్యేక హోదా ఏమీ లేనప్పటికీ, నూతన భవన వేడుకలన్నీ ఆయన చేతుల మీదుగానే జరిగాయి.సనాతన ధర్మానికి వారసులం అని చెప్పుకొనేవారు, పార్లమెంటు సాంప్రదాయాలను ఉల్లంఘించటం ఎలా అర్థం చేసుకోవాలి? కనీసం నూతన భవనంలో పార్లమెంటు కార్యకలాపాలు ప్రారంభమైన సందర్భంలో రాష్ట్రపతి ప్రసంగంతో మొదలైతే రాష్ట్రపతి పదవికి సముచిత గౌరవం దక్కేదని విశ్లేషకులు భావిస్తున్నారు. రాజ్యాంగం మనకు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్దేశిస్తే, అది ఏ విధంగా ప్రధానమంత్రిత్వ వ్యవస్థగా అవతరించిందీ ఈ వేదికలో చర్చించుకున్నాం. పార్లమెంట్ ప్రాంగణంలో ప్రధానమంత్రికి ప్రత్యేక హోదా ఏమీ లేదు. వ్యవస్థ అంతా ఒక వ్యక్తి చుట్టూ తిరిగే ఈ ధోరణి రాజ్యాంగ సంస్థల మీద జరుగుతున్న దాడిగా పరిగణించాలి. ఈ సమావేశాల్లోనే ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామక ప్రక్రియలో మార్పులు చేసే బిల్లును ప్రవేశపెడుతున్నారు. ఇకనుంచి ప్రధాని ఎవరిని ఇష్టపడితే వారే కేంద్ర ఎన్నికల సంఘం అధిపతి అవుతారు. ఈ మార్పు భవిష్యత్తులో ఎటువంటి విపత్కర పరిణామాలకు దారితీస్తుందో ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. స్వాతంత్ర్యం వచ్చాక మొట్టమొదటిసారి లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగా ఉండటం గమనార్హం. అది కూడా పాలక పక్షానికి సభలో తగినంత సంఖ్యాబలం ఉండి కూడా! నూతన భవనంలోకి అడుగిడిగిన శుభదినాన నూతన భావాలతో ఆలోచించాలి. లేకపోతే కొత్త సీసాలో పాత పానీయం లాగే ఉంటుంది ఒక జాతిగా మనం సాగించే పయనం. నూతన భవనంలోకి అడుగుపెట్టిన సందర్భంలో ఇప్పటిదాకా అద్దె ఇంట్లో ఇబ్బందులు పడి కొత్తగా ఇల్లు కట్టుకున్నవాళ్లు అనుభవించే ఉత్సాహాన్ని మనం వినాయక చవితి పండుగ రోజు పార్లమెంటు ప్రాంగణంలో చూశాం.ఒక భవనం నుంచి పక్కనే ఉన్న మరో భవనంలోకి నడిచి వెళ్లటానికి ఇంత హంగామా అవసరమా అన్న ప్రశ్న మేధావులను వేధిస్తున్నది. సర్వ సామాన్యమైన విషయానికి సెంటిమెంటల్ సెన్సేషన్‌ను సృష్టించటంలో మన ప్రధానికి ఉన్న ప్రావీణ్యం తెలిసిన విషయమే! కానీ, దేశ ప్రజలు ఈ ఉత్సాహాన్ని ఏ కారణంగా పంచుకుంటారు? భూమి పూజలు, భవన ప్రారంభోత్సవాలు, గృహప్రవేశాలు గట్రా అన్నీ కూడా అనుత్పాదక అంశాలు. పరిపాలన ద్వారా సాధించిన ప్రగతి ఇదీ అని ఇదమిద్ధంగా చెప్పుకోలేనప్పుడే అనుత్పాదక అంశాల మీద ఎక్కువ దృష్టిపెట్టి, అతి సామాన్య విషయానికి కూడా అతిగా హంగామా చేస్తారు మన నేతలు. ప్రజలు ఒక జాతిగా సంబురాలు చేసుకోవటానికి బలమైన కారణం ఏముంది? దేశ పరిస్థితిలో, ప్రజల జీవితాల్లో ఏం మార్పు వచ్చింది మనం ఒక కొత్త పార్లమెంటు భవనం నిర్మించుకున్నంత మాత్రాన? బిల్డింగులు కట్టడం సరే, వ్యవస్థలను బలోపేతం చేయాలి కదా? బలమైన వ్యవస్థలుంటేనే కదా ప్రజల అవస్థలు తీరేది. పటిమగల వ్యవస్థలతోనే సుపరిపాలన జరగాలి, ప్రజల జీవితాల్లో వెలుగులు చిమ్మాలి. అదే పార్లమెంటుకు, ప్రజాస్వామ్యానికీ నిజమైన పండుగ రోజు. ఇల్లు అలకగానే పండుగ కాదు కదా, భవనం కొత్తదైనా భావాలు పాతవే కదా? అందువల్ల కొత్త భవనం కట్టినంత మాత్రాన దేశానికి ఒనగూడిన ప్రయోజనమేంటి? ఇది వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునే కవాతు. ఏం మార్పు వస్తుంది ప్రజల స్థితిగతుల్లో? నిత్యావసర సరుకుల ధరలు ఏమైనా తగ్గించగలిగామా? ఇటీవలే టమాటో ధర కిలో 200 పలికినప్పుడు సామాన్య మనిషి విలవిల్లాడాడు. ఇప్పుడు కిలో 20 రూపాయలు కూడా లేక రైతు విలవిల్లాడుతున్నాడు. ఈ విషయంలో ప్రభుత్వానికి బాధ్యత లేదా? ఎక్కడున్నది సమస్య? ఎందుకని నిత్యావసరాల ధరలను అరికట్టలేకపోతున్నాం? రెండేండ్ల కిందట నెలకు ఐదు వేలు సరిపోయిన కుటుంబానికి నేడు పదివేలు సరిపోవడం లేదు ఇల్లు గడవటానికి! కాకపోతే డిజిటల్ చెల్లింపుల పుణ్యమాని సగటు మనిషికి అంతగా తెలియటం లేదు ధరల తీవ్రత. నగదు చెల్లించినప్పుడు పరిస్థితి వేరు. డిజిటల్ చెల్లింపులు బాగా అలవాటైపోయాయి సగటు మనిషికి.మన ఆర్థిక విధానాలతో విదేశీ పెట్టుబడులు ఆకర్షించగలిగామా? పరిశ్రమలు స్థాపించామా? ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగైనవా? విద్య, వైద్యం వంటి విషయాల్లో మెరుగైన సేవలను అందించగలిగామా? ఇవే ప్రజల జీవితాలను తాకే విషయాలు. ప్రజలు మెరుగైన జీవితాన్ని పొందినప్పుడే ఒక జాతిగా ఐకమత్యాన్ని సాధిస్తాం, ప్రగతిపథంలో పయనిస్తాం. ప్రజల కనీస అవసరాలు తీరకపోతే, కులం, మతం, ప్రాంతం, అనే విభజించే అంశాల మీదికి దృష్టి మరలుతుంది. ఆ ధోరణిని అరికట్టాలంటే మనం అనేక విషయాల్లో నూతనంగా ఆలోచించి, సంస్కరణలు చేపట్టాలి. అప్పుడే నూతన పార్లమెంటు భవనం సార్థకమవుతుంది. సాంఘిక, ఆర్థిక, రాజకీయ సంస్కరణలు, పాలనా సంస్కరణలు, ఎన్నికల సంస్కరణలు, న్యాయవ్యవస్థ సంస్కరణలు, రాజ్యాంగ సంస్కరణలు చేపట్టాలి. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టసభలకు ఒక పవిత్రత ఉంది. చట్టసభల్లో జరిగే చర్చల్లో ప్రజల ఆశలు, ఆశయాలు, భయాలూ, ఆందోళనలు కూడా ప్రతిబింబించాలి. ప్రభుత్వ దృష్టిని ఈ విషయాల మీదికి మరల్చాలి. ప్రభుత్వ విధానాలు ప్రజల ఆశయాలకు ఆకాంక్షలకు తగువిధంగా ఉండేలా సభ్యులు చూడాలి. ఇది జరగాలంటే సంస్కరణలు కావాలి.చట్టసభ అంటే ప్రభుత్వాన్ని ప్రజలకు జవాబుదారీ చేసే ఒక పవిత్ర వేదిక. ఇక్కడ ప్రజాప్రతినిధులు నిర్భయంగా పార్టీలకతీతంగా ప్రజల పక్షాన నిలవాలి. ప్రజాస్వామ్యంలో చట్టసభలు, కార్యనిర్వాహక శాఖ, న్యాయవ్యవస్థ అనే మూడు విభాగాలకు రాజ్యాంగం నిర్దిష్టమైన అధికారాలు, బాధ్యతలు నిర్ణయించింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం పార్లమెంటు నుంచే ఏర్పడినా కూడా, ప్రభుత్వాన్ని నియంత్రించటం పార్లమెంటు కీలక బాధ్యతల్లో ఒకటి. అందుకు, సభ్యులకు ప్రశ్న అనేది ఒక ఆయుధం, బడ్జెట్‌ను ఆమోదించటం ఒక ఆయుధం, చట్టాన్ని ఆమోదించడం ఒక ఆయుధం. ఇవన్నీ ప్రభుత్వాన్ని ప్రజలకు జవాబుదారీ చేయటానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు. కానీ ప్రజాప్రతినిధులు రాజ్యాంగం ప్రసాదించిన అధికారాలను వాడుకోటానికి అవరోధాలున్నాయి. దాన్నే పార్టీ క్రమశిక్షణ అంటారు. అది ఉల్లంఘిస్తే వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ రాదనే మీమాంస అందరిలో ఉంటుంది. అంటే చట్టసభలు రాజకీయపార్టీల గుప్పెట్లో బందీలవటం కాదనలేని సత్యం.

# తరాల వారధి 'కొరటాల' శత జయంతి

'ఏరా బాబూ..ఎలా ఉన్నావ్..?' అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరించే గొంతు మూగబోయి 17 సంవత్సరాలయింది. కొరటాలగా అందరూ ప్రేమగా పిలుచుకునే కొరటాల సత్యనారాయణ జన్మించి నేటికి 100 సంవత్సరాలు పూర్తయింది. 1923 సెప్టెంబర్ 24వ తేదీన గుంటూరు జిల్లా అమృతలూరు మండలం ప్యాపర్రు గ్రామంలో బుచ్చయ్య, శేషమ్మ దంపతులకు జన్మించారు. పుట్టింది భూస్వామ్య కుటుంబంలోనైనా పెరిగింది ప్రజల మధ్య. పని చేసింది శ్రామిక జనం కోసం. హైస్కూలులోనే డిటెన్షన్ విధానానికి వ్యతిరేకంగా 11 రోజుల విద్యార్థుల సమ్మెకు నాయకత్వం వహించారు. గుంటూరు ఎ.సి కాలేజీలో ఇంటర్మీడియట్‌లో చేరి మధ్యలోనే చదువు ఆపేసి ప్రజా ఉద్యమాలకు తన యావత్ జీవితాన్ని అంకితం చేశారు. నాటి నుండి ఆఖరి శ్వాస వరకు మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంతంపై అత్యంత విశ్వాసంతో ఉంటూ కమ్యూనిస్టు పార్టీలో–తొలుత ఉమ్మడి సిపిఐ తరువాత సిపిఐ(యం)లో) పనిచేశారు. 1946–48 మధ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగుతున్న రోజుల్లో ఆంధ్ర ప్రాంతంలో దానికి మద్దతుగా నిలబడి జైలుపాలయ్యారు. 1948లో అరెస్టయి కడలూరు జైలులో గడిపారు. గుంటూరు జిల్లాలో బంజరు భూములు, లంక భూముల కోసం పేదలను కదిలించి పోరాటాలు నిర్వహించారు. వ్యవసాయ కూలీల వేతనాల పెంపు కోసం పోరాడారు. పాలేర్ల పోరాటానికి అండగా నిలబడ్డారు. రేపల్లె ప్రాంతంలో చేనేత కార్మిక సంఘాన్ని నిర్మించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆ తరువాత రైతుసంఘం కార్యదర్శిగా పలు ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో పత్తి రైతుల ఆత్మహత్యల్ని వెలికితీసి వాటిపై ఆనాటి ఎన్‌టి రామారావు ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకునేందుకు కారణమయ్యారు. ప్రజాశక్తి సాహితీ సంస్థ వ్యవస్థాపక చైర్మన్‌గా దాని అభివృద్ధికి విశేష కృషి చేశారు. 1952 తొలి పార్లమెంటు ఎన్నికలలో అతి చిన్న వయస్సులోనే తెనాలి లోక్‌సభ నుండి పోటీ చేసి కేవలం 1100 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1962లో మొదటిసారి వేమూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. విశాఖ ఉక్కు ఉద్యమానికి మద్దతుగా రాజీనామా చేసిన ఎమ్మెల్యేలో ఆయన కూడా ఉన్నారు. రెండవసారి 1978లో రేపల్లె నుండి శాసనసభకు ఎన్నికయ్యారు. తెనాలి– రేపల్లె ప్రాతంలో ఆయన సాగించిన ప్రజా ఉద్యమాలు, ఆయన ప్రజా ప్రతినిధిగా ఎన్నికవ్వడానికి తోడ్పడ్డాయి. పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. 1991–97 మధ్య పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, 2002–05 మధ్య పొలిట్‌బ్యూరో సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు.

నాకు ఆయనతో 1984 నుండి ప్రత్యక్ష పరిచయం. అంతకు ముందు ఆయన గురించి వినడం, దూరం నుండి చూడడం తప్ప ప్రత్యక్షంగా తెలియదు. 1983 శాసనసభ ఎన్నికలు అయిపోగానే నేను డివైఎఫ్ఐ రాష్ట్ర బాధ్యతల్లోకి వచ్చాను. యువజన, విద్యార్థి ఉద్యమాన్ని ఆయనే పార్టీ నుండి గైడ్ చేసేవారు. ఆ తరువాత నేను రైతు సంఘంలోకి మారినప్పటి నుండి కూడా ఆ బంధం అలాగే కొనసాగుతూ వచ్చింది. ఆయన పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యాక ఆయన స్థానంలో రైతుసంఘం బాధ్యతలు నేను తీసుకున్నాను. ఆ తరువాత ప్రజాశక్తి సంపాదకునిగా బాధ్యతల్లో చేరాక ఆయనే ఆ సంస్థకు చైర్మన్‌గా ఉండేవారు. నేను



ఢిల్లీ అఖిల భారత కేంద్రానికి వెళ్లడానికి కూడా ఆయన ప్రోత్సాహమే కారణం. ఆ రకంగా రెండు దశాబ్దాలకు పైగా ఆయనతో ప్రత్యక్షంగా ఆయన గైడెన్సులో పనిచేశాను. ఎన్నో అపూర్వమైన అనుభవాలను, మంచి జ్ఞాపకాలను మిగిల్చి వెళ్ళిపోయారు.

కాఎం కొరటాల శత జయంతి సందర్భంగా ఆయన నుండి ఎన్నో అనుభవాలు నేర్చుకోవచ్చు. ఆయన నిరంతర అధ్యయనశీలి. యువజన సంఘంలో రాష్ట్ర యువజనోత్సవాలు నిర్వహించేందుకు అనుభవం లేని మానెత్తిమీద పెద్ద భారాన్ని వేసుకున్నాము. ఆయన యువకుడిగా ఉన్నప్పుడు నిర్వహించిన కార్యకలాపాలను విడమరిచి చెప్పి మీరు ఖచ్చితంగా నిర్వహించగలరు అన్న ధైర్యాన్ని ఇచ్చారు. యువజనోత్సవాల నిర్వహణకు ప్రతి సూక్ష్మమైన వివరాన్ని ఆయనతో చర్చించాకే తుది రూపం ఇచ్చేవాణ్ణి. ఈ అనుభవంతో రెండో యువజనోత్సవాలను వరంగల్‌లో నిర్వహించాం. యువజన సంఘం స్వతంత్రంగా నిధులు పోగేసుకొని నడపడానికి ఆయనిచ్చిన ప్రోత్సాహమే కారణం. అఖిల భారత కిసాన్ మహాసభ ఖమ్మంలో జరిగినప్పుడు రాష్ట్రం మొత్తం మీద వేలాదిమంది ఎర్ర చొక్కా వలంటీర్లకు శిక్షణనిచ్చి కవాతు నిర్వహించాం. అందులో 3,500 మందికి 10 రోజులపాటు క్యాంపు నిర్వహించి వివిధ జిల్లాల్లో శిక్షణ ఇచ్చాము. యువ నాయకత్వాన్ని అభివృద్ధి చేయడానికి అనకాపల్లిలో 10 రోజులపాటు రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించాము. యువజన సంఘం జిల్లా నాయకత్వాన్ని అభివృద్ధి చేయడానికి ఈ క్యాంపు ఎంతగానో తోడ్పడింది. వీటన్నింటి వెనక ఉన్నది కొరటాల మార్గదర్శకత్వం.

నేను యువజన సంఘం నుండి పాక్షికంగా రిలీవ్ అయి రెండు సంవత్సరాలపాటు రైతు రంగంలో ప్రత్యక్షంగా పనిచేశాను. ఈ కాలంలో వ్యవసాయ రంగంలో అనేక క్లిష్టమైన సమస్యలను అధ్యయనం చేయడానికి కాఎం కొరటాల నన్ను వెంటబెట్టుకొని తిప్పారు. అప్పుడప్పుడే మొదలువుతున్న రొయ్యల సాగులో అనేక మెళకువలు నేర్చుకోవడానికి రొయ్యల సాగు వలన వచ్చే పరిణామాలను అర్థం చేసుకోవడానికి ఆయనతో జరిపిన చర్చలు తోడ్పడ్డాయి. పేద రైతుల పునాదిగా రైతు ఉద్యమాన్ని నిర్వహించాలన్న పార్టీ డైరెక్షన్‌కు అనుగుణంగా రైతు సంఘాన్ని కొత్త ఒరవడిలో నడపాలని నిర్ణయించుకున్నాం. రేపల్లె–తెనాలి ప్రాంతాలను సందర్శించి పేద రైతుల సమస్యలను ప్రత్యేకంగా అధ్యయనం చేయడానికి ఆయన తోడ్పడ్డారు. వస్తున్న మార్పులను ఆయన నిశితంగా పరిశీలించేవారు. ఆ చర్చల్లో నుండే కౌలు రైతులను ప్రత్యేకంగా ఆర్గనైజ్ చేయాలన్న ఆలోచన వచ్చింది. రైతు సంఘంలో అంతర్భాగంగానే కౌలు సంఘాన్ని ప్రారంభించాము. ఆ తరువాత అది స్వతంత్ర సంఘంగా మారి తన కాళ్ళపై తను నిలబడి పని చేస్తున్నది. వ్యవసాయ రంగంలో అత్యంత క్లిష్టమైన సమస్య నీటిపారుదల రంగం. సుందరయ్య రాసిన 'ఆంధ్రప్రదేశములో సమగ్ర నీటి పథకం' పుస్తకం చదివినా అర్థమైందని చెప్పలేను. నేను చదివిన ప్రతి అంశాన్ని కొరటాలతో చర్చించిన తరువాతే నాకు బోధపడేది. కొల్లేరు సమస్య ఆరోజు వివాదాస్పదంగా ఉండేది. సుందరయ్య గారు కొన్ని శాస్త్రీయ పరిష్కారాలు చూపారు. వాటిని భూస్వాములు ఆమోదించలేదు. కొరటాలతో కలిసి పడవల మీద కొల్లేరు సందర్శించి పరిశీలించాము. ఆ తరువాత పశ్చిమ గోదావరి జిల్లా కమిటీ దీన్నొక ముఖ్య సమస్యగా స్వీకరించి ప్రజల్ని సమీకరించి ఉద్యమాన్ని నడిపింది. పేద రైతులు, వృత్తిదారుల సంరక్షణను మేము ప్రధానంగా ముందుకు తీసుకొచ్చాము. నూతన ఆర్థిక విధానాలు అమలయ్యాక తొలి దశలో ఆత్మహత్యలు మొదలయ్యాయి. ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను కాఎం కొరటాల పరామర్శించి దానికి కారణాలను శోధించారు. కొంతమంది జడ్జిలు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ప్రత్యేకంగా కమిటీ నియమించి అధ్యయన నివేదికను వెల్లడించారు. ప్రత్యామ్నాయ నినాదాలతో మన రైతుసంఘం, పార్టీ దీన్నొక ఎజెండాగా మార్చగలిగాయి. నాటి కాంగ్రెస్, తెలుగుదేశం రెండు పార్టీలు రైతు ఆత్మహత్యలను గుర్తించడానికి నిరాకరించాయి. అప్పటికే చేనేత కార్మికుల ఆకలి చావుల మీద, మహబూబ్‌నగర్ జిల్లా కరువు చావుల మీద ఆయన లోతుగా అధ్యయనం చేసి ఉద్యమాలు నడిపి ఉన్నారు. ఈ ఆత్మహత్యలకు నూతన ఆర్థిక విధానాలకు మధ్య ఉన్న సంబంధాన్ని మేము రైతుల్లో ప్రచారం చేయడానికి రైతు రక్షణ యాత్రను చేపట్టాం. హైదరాబాద్‌లో పెద్ద సభ కూడా జరిగింది. రైతు రంగంలో ఉద్యమ కార్యకర్తలను పెంచుకోడానికి, ఉన్నవారిని చురుగ్గా పని చేయించడానికి ఉయ్యూరులో ప్రత్యేకంగా నిర్వహించిన శిక్షణా శిబిరానికి ఆయన సలహామీదే సిలబస్ రూపొందించాం. పంటలవారీ సమస్యలు, సహకార రంగంలో చక్కెర ఫ్యాక్టరీలు, చెరకు ధర నిర్ణయించే తీరు ఇవన్నీ ఆయన దగ్గర నేర్చుకున్నవే. ఈ క్రమంలోనే గొర్రెల మేకల పెంపకందార్ల సమస్య మా ముందుకొచ్చింది. కొరటాల సలహాతో రైతుసంఘం చొరవ తీసుకొని మేమే దానికి ఆర్థిక సహకారం కూడా అందించి సంఘాన్ని నిర్మించాము. అది కూడా ఇప్పుడు స్వతంత్ర సంఘంగా పని చేస్తున్నది.

కార్యకర్తల పట్ల ఆయన అభిమానం ఎనలేనిది. ఆయన వయస్సు పెద్దదీ. సీనియర్ కమ్యూనిస్టు. అయినా జూనియర్లతోనూ, యువతీ యువకులతోనూ కలిసి పోయేవారు. ఆయనతో మాట్లాడేటప్పుడు ఏమాత్రం జంకు ఉండేది కాదు. స్వేచ్ఛగా చర్చించడానికి అవకాశం ఇచ్చేవారు. విడమరిచి చెప్పేవారు. సమస్య వస్తే పరిష్కారానికి తోడ్పడేవారు. క్షేత్రస్థాయి వరకు శాఖా సమావేశాలకు వెళ్ళమని ప్రోత్సహించేవారు. ఆయన క్షేత్రస్థాయి నుండి పైకి ఎదిగివచ్చిన నాయకుడు. మాలాంటి వాళ్ళను క్షేత్రస్థాయికి పంపి పై నాయకత్వానికి అవసరమైన అర్హతలు సాధించేందుకు తోడ్పడ్డారు. ఏదైనా ఒక కార్యక్రమం తీసుకున్నప్పుడు అతి అంచనాలకు పోకుండా వాస్తవిక దృక్పథంతో వ్యవహరించేందుకు, ఆచరణాత్మక సమస్యలను ఎదుర్కొని పరిష్కరించేందుకు, అన్నిటినీ మించి వైఫల్యాలు ఎదురైనప్పుడు ధైర్యం చెప్పేందుకు ఆయన ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. సోవియట్ యూనియన్ కూలిపోయినప్పుడు ఆయనతో రోజులతరబడి జరిపిన సుదీర్ఘ చర్చలు ఇప్పటికీ జ్ఞాపకమున్నాయి. కేంద్ర కమిటీ తీర్మానాలను విడమరిచి చెప్పేవారు. పార్టీపై విశ్వాసాన్ని పునరుద్ధరించుకునే ఒక చారిత్రక మూల మలుపులో ఈ అధ్యయనం, చర్చలు నన్ను నేను నిలబెట్టుకునేందుకు ఎంతగానో తోడ్పడ్డాయి.

నేను ప్రజాశక్తికి మారడానికి కూడా ఆయన ప్రోత్సాహమే కారణం. అప్పటి వరకు నాకు పత్రికా రంగంలో ఎటువంటి అనుభవం లేదు. యువజన, రైతు సంఘాలలో మాస పత్రికలు నేనే నడిపేవాణ్ణి. అవి లాభదాయకంగా కూడా నడిచాయి. రైతు ఉద్యమ పోషణకు కూడా రైతువాణి తోడ్పడేది. కొరటాల రైతుసంఘం కార్యదర్శిగా రిలీవ్ అయి నేను రైతుసంఘం బాధ్యతలు తీసుకునే మధ్యకాలంలో రైతువాణి బాధ్యతలు చేపట్టాను. ఇది మినహా నాకు వేరే అనుభవం లేదు. అయినా ఆనాడున్నటువంటి పరిస్థితుల్లో కాఎం మోటూరు హనుమంతరావు వృద్ధాప్యం దృష్ట్యా మరో ప్రత్యామ్నాయం కోసం పార్టీ పరిశీలిస్తున్న సమయంలో కొరటాల నా పేరు సూచించారు. మొదట్లో నాకు ఇష్టం లేకపోయినా ఆయనిచ్చిన విశ్వాసంతోనే బాధ్యతలు స్వీకరించాను. సంపాదకుడిగా పనిచేసిన ఐదేళ్ళ కాలంలోనే ఎన్నో ప్రయోగాలు చేశాము. వాటన్నింటి వెనక కాఎం కొరటాల ప్రోత్సాహం, మద్దతు ప్రధానమైన కారణం. 2005 చివర్లో నేను ఢిల్లీకి మకాం మార్చిన తరువాత కూడా ఆయనతో వ్యక్తిగత సంబంధాలు కొనసాగాయి. తర్వాత అనతికాలంలోనే ఆయన చనిపోవడం అత్యంత బాధాకరం. ఆయన శతజయంతి సందర్భంగా జ్ఞాపకాలు నెమరువేసుకొని విప్లవోద్యమానికి అంకితమై పని చేసేందుకు ఆయన స్ఫూర్తి ఈ తరానికి ఎంతగానో తోడ్పడుతుంది.

# త్యాగాల చిరునామా పైలా చంద్రమ్మ

బానిస బతుకులు వద్దని విముక్తి కొరకు బంధనాలను తెంచుకోవడం కోసం బందూకులు అందుకున్న రోజులవి. నక్సల్బరి పోరు దారిలో శ్రీకాకుళ ఉద్యమం ఉరకలేస్తున్న రోజుల్లో ఆ ప్రభావం పైలా చంద్రమ్మపై బలంగా పడింది. శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం రాజాం గ్రామంలో చెల్లూరి చిన్నయ్య, కామమ్మ దంపతులకు ఏడవ సంతానం చంద్రమ్మ. శ్రీకాకుళ పోరులో చంద్రమ్మ బాల్యం నుంచి చురుకైన పాత్ర పోషించారు. పార్టీ రాత్రి పాఠశాలలు పెడితే అందులో అక్షర జ్ఞానం నేర్చుకున్నది. పైలా వాసుదేవరావును టెక్కలి డివిజన్‌కు ఆర్గనైజర్‌గా కేటాయించింది పార్టీ. ఆయన రాజాంను కేంద్రం చేసుకొని పనిచేశారు. సారా వ్యతిరేక ఉద్యమం నడిపారు, కూలిరేట్లు పెంచాలని ఉద్యమించారు. చురుకుగా పనిచేస్తున్న చంద్రమ్మ గరుడభద్ర కూలి రేట్లు పెంచాలని జరిగిన ప్రదర్శనలో పాల్గొన్నది. పార్టీ నిర్ణయం మేరకు భూస్వామి మద్ది కామేష్ పంట కోతలో పాల్గొన్నది. పంటకోతతో సాయుధ పోరాటం ప్రారంభమైంది. గ్రామాల్లో ఉన్న ముఖ్యులను అజ్ఞాతవాసంలోకి వెళ్ళమని పార్టీ ఆదేశించడంతో ఆ మేరకు చంద్రమ్మ అజ్ఞాతవాసంలోకి వెళ్లి, అనంతరం మహేంద్రగిరిలో ఉన్న గెరిల్లా దళాల వద్దకు చేరుకున్నారు. మొదటగా పుచ్చ అప్పలస్వామి దళంలో చంద్రమ్మ పని చేశారు. పైలా వాసుదేవరావును 1970లో తెంటిలిగం కొండల్లో వివాహం చేసుకున్నారు. 1971లో పాప జన్మించింది. పిల్లలు ఉద్యమానికి ఆటంకం అని విప్లవ సానుభూతిపరులకు పెంపకానికి ఇచ్చి, పేగు బంధం వీడి వర్గ బంధాన్ని ఎంచుకొని దళంలోకి వెళ్లిపోయారు. కవిటి, ఉద్దానం ఏజెన్సీ ప్రాంతాల్లో భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో పాల్గొని వారి ఆస్తులను స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచారు. రైతాంగ ఉద్యమాలలో కీలక భూమిక పోషించారు. గిట్టుబాటు ధర కోసం ఎన్నో ఉద్యమాలు నడిపారు. ఉద్దానం ప్రాంతంలో ప్రజలకు తాగునీరు కోసం జరిగిన పోరాటాల్లో ముందు భాగాన నిలిచారు. 1/70 చట్టం అమలు కోసం, 5వ షెడ్యూల్లో ఆదివాసీ గ్రామాలన్నీ చేర్చాలని, అటవీ శాఖ అధికారుల దుర్మార్గాలకు వ్యతిరేకంగా అడవులపై, కొండలపై ఆదివాసీలకు హక్కులు దక్కాలని ఆమె అలుపెరగని పోరాటాలు చేశారు. మత్స్యకారులను నిర్వాసితులను చేస్తూ గ్రామాలను ధ్వంసం చేసే సాండ్ మైనింగ్ ట్రైమాక్స్ కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన ప్రజా ఉద్యమంలో పాల్గొన్నారు. షావుకారుల, వడ్డీ వ్యాపారుల దోపిడి నుంచి ఆదివాసీలను విముక్తి చేయడానికి శ్రమించారు. దశాబ్దాల పాటు ఆదివాసీలు పెట్టుకున్న అర్జీలపై స్పందించని పోలీసులు, పాలకులు ఉద్యమంలో రక్తపుటేర్లు పారించారు. రంగామీటియా కొండల్లో జరిగిన కాల్పుల్లో దీటుగా శత్రువుని ఎదుర్కొని సహచరులను తప్పించి దళాన్ని రక్షించుకుంది.

# ఖతార్ విమానం అత్యవసర ల్యాండింగ్




రంగారెడ్డి :శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఖతార్ ఎయిర్ లైన్స్ విమానం అత్యవసర ల్యాండింగ్ అయింది. దోహా నుండి నాగపూర్ వెళ్లాల్సిన కత్తర్ విమానం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు దారి మళ్లించారు. నాగపూర్ లో వాతావరణం అనుకూలించకపోవడంతో శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు దారి మళ్లించినట్లు సమాచారం. విమానంలో 300 మంది ప్రయాణికులు శంషాబాద్ ఎయిర్ లో సేఫ్ గా ల్యాండింగ్ అయ్యారు.

## కొప్పుల హరీశ్వర్ రెడ్డి మృతి పట్ల మంత్రి వేముల సంతాపం

వేల్పూర్ :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్, పరిగి మాజీ ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకులు కొప్పుల హరీశ్వర్ రెడ్డి మృతి పట్ల రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన హరీశ్వర్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని కొనియాడారు. హరీశ్వరరెడ్డి గారి కుమారుడు ప్రస్థుత పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్ రెడ్డి మృతి పట్ల మంత్రి కొప్పుల ఈశ్వర్ సంతాపం

హైదరాబాద్ :మాజీ డిప్యుటీ స్పీకర్ , పరిగి మాజీ ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకులు కొప్పుల హరీశ్వర్ రెడ్డి మృతి పట్ల రాష్ట్ర ఎస్సి అభివృద్ధి, మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. హరీశ్వర్ రెడ్డి రాజకీయాల్లో కొనసాగుతూ.. ప్రజల్లో తనదైనా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు

# సుందర కశ్మీరంలో మళ్లీ అలజడి

దట్టంగా అడవులు, కొండలు ఉండే ప్రాంతాలను ఎంచుకుని భద్రతా బలగాలపై దాడికి తెగబడటం ఇటీవలి కాలంలో మిలిటెంట్లు అనుసరిస్తున్న వ్యూహం. గత నెలలో ముగ్గురు ఆర్మీ జవాన్లను హతమార్చిన ప్రాంతం కుల్గామ్ కూడా దట్టమైన అటవీ ప్రాంతమే. కొండలు, కోనలు ఉండే అటవీప్రాంతంపై సమగ్ర అవగాహన ఉంటే తప్ప సైన్యం మిలిటెంట్లను తిప్పికొట్టడం సాధ్యం కాదు. తమకు బాగా పట్టున్న ఇలాంటి ప్రాంతాల్లో వారానికి సరిపడా ఆహారం, మందుగుండు సిద్ధం చేసుకుని ఒక పద్ధతి ప్రకారం మిలిటెంట్లు సైన్యాన్ని తామున్నచోటకు రప్పిస్తున్నారు. కొండలపై మాటుగాసి తమవైపు వస్తున్న బలగాలపై కాల్పులు జరపటం మిలిటెంట్లకు సులభమవుతోంది. ఎత్తయిన ప్రాంతంలో ఉండటం వల్ల భద్రతా బలగాలకు బాసటగా వచ్చే హెలికాప్టర్లపై సునాయాసంగా దాడులు చేయగలుగుతున్నారు. 370వ అధికరణను రద్దుచేసి, జమ్మూ?కశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడగొట్టి నాలుగేళ్లు కావస్తోంది. అటు తర్వాత కశ్మీర్లో పరిస్థితి మెరుగుపడిందని, ఆర్థికంగా కోలుకోవటంతోపాటు భద్రతరీత్యా సురక్షితంగా ఉన్నదని బీజేపీ నేతలు చెబుతూ వచ్చారు. గతంతో పోలిస్తే కశ్మీర్కు పర్యాటకుల సంఖ్య పెరిగింది. నగరాలు, పట్టణాల్లో మిలిటెంట్ల ఆటలు సాగటం లేదు. కానీ అంతమాత్రానికే సంతృప్తి పడితే ప్రమాదకర పర్యవసానాలుంటాయని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. మిలిటెంట్ల ఫోన్ సంభాషణలను వినటం, వారి ఆనుపానులు ఎక్కడ వున్నాయో కచ్చితంగా అంచనా వేయటంలాంటి అంశాల్లో సైన్యం విఫలమవుతోంది. మైదాన ప్రాంతాల్లో గతంతో పోలిస్తే పరిస్థితి మెరుగుపడింది. అక్కడ భద్రతా బలగాలకు సమాచార వ్యవస్థ పటిష్టంగా ఉండటంతో మిలిటెంట్ల ఆటలు సాగడం లేదు. ఉగ్రవాద దాడులు పెరగటం వెనక ఎప్పటిలాగే పాకిస్తాన్ హస్తం ఉండటం బాహాటంగా కనబడుతోంది. వాస్తవానికి పాక్ ఆర్థికంగా దివాలా తీసి, ఇప్పట్లో కోలుకునే అవకాశం లేని స్థాయికి చేరుకుంది. రాజకీయంగా సరేసరి. ఇమ్రాన్ ఖాన్ను గద్దెదించిన నాటినుంచీ సైన్యంపై సాధారణ ప్రజానీకంలో ప్రతికూలత పెరిగింది. మరోపక్క ఉగ్రవాదులకు నిధులు అందజేయటానికి తోడ్పడే సంస్థలనూ, దేశాలనూ నిరోధించేందుకు అంతర్జాతీయంగా ఏర్పాటైన ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ పాకిస్తాన్పై నిఘా ఉంచింది. అయినా సరే అది తన వెనకటి గుణాన్ని వదులుకోవటానికి సిద్ధపడటం లేదని కశ్మీర్ తాజా పరిణామాలు చెబుతున్నాయి. ఇప్పుడు జరిగిన దాడులకు బాధ్యులుగా చెప్పుకున్న ద రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబాకు అనుబంధంగా పుట్టుకొచ్చిందని మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. యాక్షన్ టాస్క్ ఫోర్స్ సంస్థ ఆంక్షలను అధిగమించటానికి పాకిస్తాన్ ఈ కొత్త ఉగ్ర సంస్థను సృష్టించిందని సులభంగానే గ్రహించవచ్చు. సరిహద్దులకు ఆవలినుంచే టీఆర్ఎఫ్కు ఆయుధాలు, డ్రగ్స్ అందుతున్న సంగతి కూడా నిర్ధారణ అవుతోంది. ఎన్కౌం టర్లను పరిశీలిస్తే బలగాలకు మార్గదర్శకాలిచ్చి వారిని నడిపించాల్సిన ప్రధాన అధికారులే బలవుతున్న సంగతి అర్థమవుతుంది. దాడులకు సీనియర్ అధికారులు నేతృత్వం వహించాలన్నది ఒకరకంగా మంచి నిర్ణయమే. ఇందువల్ల దాడుల్లో చురుగ్గా పాల్గొనేందుకు కింది స్థాయి జవాన్లు సంసిద్ధులవుతారు. అయితే దానికి తగినట్టుగా మిలిటెంట్లు మాటువేసిన ప్రాంతాన్ని నిర్ది ష్టంగా, నిర్దుష్టంగా నిర్ధారించుకోవటానికి అవసరమైన పరికరాలు వారికి అందుబాటులో ఉంచటం అతి ముఖ్యం. తగిన వ్యూహాన్ని రూపొందించటంలో, బలగాల్లో ఆత్మవిశ్వాసం నింపి, వారి నమ్మ కాన్ని గెల్చుకోవటంలో సీనియర్ల పాత్ర కీలకమైనది. అటువంటి అధికారులను కోల్పోవటం వల్ల భద్రతా బలగాలకు కలిగే నష్టం అంతా ఇంతా కాదు. ఇవన్నీ శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించినవి. వీటికి సమాంతరంగా కశ్మీర్లో మళ్లీ రాజకీయ ప్రక్రియ ప్రారంభించటానికి అవసరమైన చర్యలు తీసుకోవటానికి కేంద్ర ప్రభుత్వం పూనుకోవాలి. రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడ గొట్టాక అంతా మెరుగైందని బీజేపీ నేతలు చెబుతున్నా ఉగ్రవాదుల ఆగడాలు క్రమేపీ పెరుగుతున్న సంగతి కాదనలేనిది. పండిట్లపైనా, వలస వచ్చిన వారిపైనా మిలిటెంట్ల దాడులు జరుగుతున్నాయని గతంలో కశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించిన బృందంలోని సభ్యురాలు రాధాకుమార్ ఇటీవలే గుర్తుచేశారు. కశ్మీర్లో నిరుద్యోగిత దేశ సగటుకన్నా మూడు రెట్లు ఎక్కువున్నదని ఆమె అంటు న్నారు. ఇప్పుడు ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతం 2015 నుంచి మిలిటెన్సీకి దూరంగా ఉంది. అక్కడ గత ఏడెనిమిదేళ్లుగా చెప్పుకోదగిన ఘటనలు లేవు. అటువంటిచోట ఉగ్రవాదులు భద్రతా బలగాలపై దాడులు చేయగలిగారంటే ఆలోచించాలి. కశ్మీర్లో నిరుడు దాదాపు వందమంది యువకులు ఉగ్రవాద సంస్థల్లో చేరారని, వీరిలో చాలామంది టీఆర్ఎఫ్ వైపు మొగ్గారని గణాంకాలు చెబుతున్నాయి. కనుక ఉగ్రవాదాన్ని నిరోధించటానికి అవసరమైన చర్యలు తీసుకుంటూనే రాజకీయ ప్రక్రియ ప్రారంభించటం, యువతలో నిరుద్యోగితను అరికట్టడం వంటి చర్యలు అవసరం.

# చంద్రబాబును ముంచిన అతి విశ్వాసం



రాజమండ్రి, సెప్టెంబర్ 24:నలభై పదుల రాజకీయ జీవితంలో చంద్రబాబు ఎన్నడూ లేని విధంగా ఇబ్బందులు పడుతున్నారు. గత పదకొండు రోజుల నుంచి రాజమండ్రి జైలులోనే ఉన్నారు. బెయిల్ రాలేదు. న్యాయ పోరాటం ఫలించలేదు. ఆయనకు అన్నీ ప్రతికూల తీర్పులే రావడంతో ఇక ఉన్నత న్యాయస్థానం ఆశ్రయించక తప్పని పరిస్థి?తి. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ నేతలు లీగల్ టీంతో సమావేశమై చర్చించారు. హైకోర్టులో క్వాష్ పిటీషన్ కొట్టివేయడంతో ఇక చంద్రబాబు తరుపున న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నారు. సోమవారం సుప్రీంకోర్టులో పిటీషన్ వేయనున్నట్లు తెలిసింది. లోకేష్ ఢిల్లీలోనే ఉండి న్యాయనిపుణులతో సంప్రదింపులు చేస్తున్నారు. చంద్రబాబు చుట్టూ కేసుల ఉచ్చు బిగుసుకుంటుంది. ఆయన తన జీవితంలోనే జైలు గడప తొక్కకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. తనపై నమోదవుతాయని తెలిసిన వెంటనే ముందస్తు బెయిల్ తెచ్చుకోవడం, స్టేలు తెచ్చుకుని ఆయన ఇప్పటి వరకూ నెట్టుకొచ్చారు. కానీ ఈసారి మాత్రం రివర్స్ అయింది. ఆయన ఊహించిన విధంగా జరగలేదు. ఒకవేళ అరెస్టయితే వెంటనే తనకు బెయిల్ వస్తుందని భావించి ఉండవచ్చు. కానీ పథ్నాలుగు రోజులకు పైగానే జైలులో ఉండాల్సి ఉంటుందని ఆయన ఊహకు కూడా అందకపోయి ఉండవచ్చు. స్కిల్ డెవలెప్మెంట్ కేసు మాత్రమే కాదు ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, ఫైబర్ నెట్ కేసు వరసగా వెంటపడుతున్నాయి. మరిన్ని కేసులు ఆయనపై నమోదయ్యే అవకాశాలున్నాయి. అసలు జగన్ ను చంద్రబాబు తక్కువ అంచనా వేశారు. ఎన్నికలకు ఇంకా తొమ్మిది నెలల మాత్రమే సమయం ఉండటంతో జగన్ తన జోలికి రాడని భావించారు. ఆ ఆత్మవిశ్వాసంతో తనను ఏమీ పీకలేరంటూ వ్యాఖ్యలు చేశారు. అయితే స్కిల్ డెవలెప్మెంట్ స్కామ్ కేసు ఈ రకంగా మెడకు చుట్టుకుంటుందని చంద్రబాబు భావించలేదు. జగన్ ప్రభుత్వం తనను అరెస్ట్ చేస్తే సానుభూతి వస్తుందని, అందుకే తన అరెస్ట్కు ప్రయత్నించకపోవచ్చున్న అంచనాలు తలకిందులయ్యాయి. ఇప్పుడు గత కొద్ది రోజులుగా జైలులోనే మగ్గి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జాగ్రత్త పడి ముందస్తు బెయిల్ దరఖాస్తు చేసుకుని తెచ్చుకుంటే సరిపోయేదని పార్టీ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. సీఐడీ అధికారులు చంద్రబాబును ఈ కేసులో విచారణ చేశారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల పాటు రాజమండ్రి జైలులోనే విచారణ జరిగిందిఈ విచారణలో చంద్రబాబు ఎలాంటి ప్రశ్నలు ఎదుర్కొంటారు? ఎలా జవాబు చెబుతారన్నది ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా చంద్రబాబుతో రాజమండ్రి జైలులో న్యాయవాది లక్ష్మీనారాయణ ములాఖత్ అయ్యారు. ఆయన చేత వివిధ పత్రాలపై సంతకాలు తీసుకున్నట్లు తెలిసింది. కోర్టు తీర్పులపై చంద్రబాబుకు ఆయన వివరించినట్లు సమాచారం. తదుపరి కార్యాచరణను కూడా ఇరువురు చర్చించుకున్నారని తెలిసింది.

# క్రీడాకారులపై చైనా చిన్న చూపు.. భారత్ ఆగ్రహం




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 :చైనాలో 19వ ఆసియా క్రీడల జరగనున్నాయి. అయితే ఇందుకు సంబంధించి ఇండియాకు చెందిన క్రీడాకారులపై చైనా వివక్ష చూపుతోందని వార్తలు వచ్చాయి. అంతేకాదు ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్కు చెందినటువంటి క్రీడాకారులకు వీసాలతోసహా అక్రిడిటేషన్ను కూడా నిరాకరించినట్లు సమాచారం. అయితే దీనిపై తాజాగా ఇండియా తన స్పందనను తెలియజేసింది. అంతేకాదు క్రీడాకారులను అడ్డుకునేందుకు చైనా ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి చర్యలకు దిగిందని ఆరోపించింది. ఈ అంశంపై అధికారికంగా తమ నిరసనను తెలియజేసింది. ఇదిలా ఉండగా.. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ సైతం చైనా పర్యటనను రద్దు చేసుకుంటున్నట్లు భారత విదేశాంగశాఖ తెలిపింది. ఇక వివరాల్లోకి వెళ్తే.. చైనాలోని హాంగ్జౌలో జరగనున్న 19వ ఆసియా క్రీడల ప్రవేశానికి ఇండియాలోని అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కొందరు క్రీడాకారులకు అక్రిడిటేషన్ నిరాకరించినట్లు భారత ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఉద్దేశపూర్వకంగానే భారత క్రీడాకారులపై చైనా ఇలాంటి వివక్ష చూపినట్లు తెలుస్తోంది. అయితే స్థానికత, వర్గం ఆధారంగా తమ దేశ పౌరులను భిన్నంగా చూడటం పట్ల భారత్ గట్టిగా తిరస్కరిస్తోంది. అలాగే అరుణాచల్ప్రదేశ్ ప్రాంతం ఎప్పటికీ భారత్లో భాగమేనని భారత విదేశీ వ్యవహారాలశాఖ కార్యదర్శి అరిందమ్ బాగ్చి తెలిపారు. భారత క్రీడాకారులపై ఉద్దేశపూర్వకంగా, ఎంపిక పద్ధతిలో వివక్ష చూపడం పట్ల ఢిల్లీతోపాటు అటు బీజింగ్లోనూ భారత్ తమ నిరసను వ్యక్తం చేసింది. చైనా పాల్పడ్డ ఇలాంటి చర్యలు నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందంటూ పేర్కొంది. తమ ప్రయోజనాలను కాపాడుకునేం దుకు అవసరమైన చర్యలు తీసుకునే హక్కు ఇండియాకు ఉంటుందని చెబుతూ విదేశీ వ్యవహారాల శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు సరిహద్దుల విషయంలో పదే పదే కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నటువంటి చైనా ఇటీవల మరోసారి అలాంటి చర్యకే పాల్పడింది. అరుణాచల్ప్రదేశ్, అక్సాయ్ చిన్లను తమ భూభాగంలో చూపుతూ ఓ కొత్త మ్యాప్ను విడుదల చేసింది. దీంతో ఇది దేశవ్యాప్తంగా వివాదాస్పదమైన విషయం తెలిసిందే. అంతేకాదు దీనిపై భారత ప్రభుత్వం కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇలాంటి తప్పుడు చర్యలకు పాల్పడటం సరిహద్దు వివాదాలను మరింత రగల్చడమేనని ఆగ్రహం వ్యక్తంచేసింది. అసలు ఎటువంటి ఆధారాలు అనేవి లేకుండా మ్యాప్ను రూపొందించడంపై మండిపడింది. అయితే దౌత్యమార్గాల్లో దీనిపై గట్టి నిరసన వ్యక్తం చేసినప్పటికీ కూడా ఇదంతా చట్టం ప్రకారమే చేస్తున్నామంటూ చైనా తమ చర్యను సమర్థించుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అయితే చైనా ఇలా తప్పుడు మ్యాప్ విడుదల చేసినంత మాత్రాన ఎలాంటి మార్పులు జరగవంటూ భారత్ గట్టి కౌంటర్ వేసిన సంగతి తెలిసిందే.

# నేతలతో జనసేన వరుస భేటీలు..



విజయవాడ, సెప్టెంబర్ 24:స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్, టీడీపీ-జనసేన పొత్తు ప్రకటనతో ఏపీ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. ఎన్నికలకు ఇంకా ఆరు నెలలు సమయం ఉన్నా.. ఈ పరిణామాలతో ఏపీలో ఇప్పుడే పొలిటికల్ హీట్ పెరిగింది. చంద్రబాబు అరెస్ట్తో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. బాబు అరెస్ట్ తర్వాత వెంటనే టీడీపీతో పొత్తుపై జనసేన ప్రకటన చేయడం కీలకంగా మారింది. ఆ ప్రకటన తర్వాత జనసేన మరింత స్పీడ్ పెంచింది.తమ పార్టీ క్యాడర్ ఎక్కువగా ఉన్న స్థానాలపై జనసేన ఫోకస్ పెట్టింది. ఆయా నియోజకవర్గాల్లో పర్యటనలు చేయడంతో పాటు నేతలతో సమావేశాలు నిర్వహిస్తూ పార్టీని బలోపేతం చేసే దిశగా జనసేన అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాపై జనసేన కన్నేసినట్లు తెలుస్తోంది. తిరుపతిలో జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన నేతలతో సమావేశం కానున్నారు. నియోజకవర్గాల వారీగా నేతలతో భేటీ కానున్నారు. తిరుపతి, నగరి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, గంగాధర నెల్లూరు నియోజకవర్గాల నేతలతో తిరుపతిలో నాగబాబు సమావేశం నిర్వహించనున్నారు. ఇక 24న పుంగనూరు, కుప్పం, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, మదనపల్లె, తంబళ్లపల్లి నియోజకవర్గాలకు చెందిన పార్టీ నేతలతో భేటీ కానున్నారు. చిత్తూరు జిల్లాలో జనసేన బలోపేతం, టీడీపీతో సమన్వయం చేసుకోవడం, భవిష్యత్ కార్యాచరణ లాంటి అంశాలపై నేతలకు నాగబాబు దిశానిర్దేశం చేయనున్నారని తెలుస్తోంది. తొలుత నియోజకవర్గాలకు చెందిన పార్టీ కార్యకర్తలు, క్రియాశీలక సభ్యులతో సమావేశం అవుతారు. ఆ తర్వాత నియోజకవర్గానికి చెందిన నేతలతో విడిగా భేటీ అవుతారు. రెండు రోజుల పాటు నేతలతో సమావేశాల అనంతరం 24న సాయంత్రం తిరుపతి నుంచి తిరుగు ప్రయాణం అవ్వనున్నారు. ఈ సమావేశాల్లో జనసేన ఆస్ట్రేలియా కోఆర్డినేటర్ కలికొం శశిధర్తో పాటు కాన్ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ హెడ్ వేములపాటి అజయ్ కుమార్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పాల్గొననున్నారు. ఈ సమావేశాలకు జనసేన నేతలు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నారు. నాగబాబు పర్యటను విజయవంతం చేయాలని శ్రేణులకు నేతలు పిలుపునిచ్చారు. టీడీపీతో జనసేన పొత్తు ఖాయమైన క్రమంలో చిత్తూరు జిల్లాలో నాగబాబు పర్యటిస్తుండటం, నేతలతో సమావేశం కానుండటం కీలకంగా మారింది.

తిరుపతి అసెంబ్లీ స్థానంతో పాటు పలు నియోజకవర్గాల్లో జనసేనకు బలం ఉంది. దీంతో పొత్తులో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు సీట్లను జనసేన ఆశిస్తోంది. సమావేశంలో దీని గురించి కూడా చర్చ జరిగే అవకాశముందని తెలుస్తోంది. ఇటీవల రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ ములాఖత్ అయ్యారు. అనంతరం వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి వెళ్తాయని తెలిపారు. సీట్ల సర్దుబాటు గురించి ఇప్పుడు చర్చించుకోవాల్సిన అవసరం లేదని, ఎన్నికల సమయంలో ఆలోచిస్తామన్నారు. ప్రస్తుతం రెండు పార్టీలు కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తాయని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# గణపతి పూజల్లో పాల్గొన్న మంత్రి అంబటి



సత్తెనపల్లి : ప్రజాపాలన : విగ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరుగుతున్న వేడుకలలో రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు పట్టణంలోని పలు వార్డులలో నాయకుల ద్వారా ఏర్పాటుచేసిన మండపాలను సందర్శించి , ప్రత్యేక పూజలు చేసారు. నిర్వాహనులను అభినందించారు. ఈ సందర్భంగా రానున్న ఏడాది అంతా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఆయన సందర్శించారు. ముప్పాళ్ళ మండలంలోని రుద్రవరం గ్రామం లో స్థానికులు ఏర్పాటుచేసిన మండపంలో ఆయన విగ్నేశ్వరుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేదీప్యమానంగా అలంకరించిన మండపాలలో భక్తుల నుంచి విశేష పూజలు అందుకున్న విఘ్ననాయకుని ప్రతిమలు అట్టహాసంగా నిమజ్జనానికి ఊరేగింపుగా తరలి వెళ్లాయి. సాంస్కృతి కార్యక్రమాలు, ఉన్నదానాలతో నిర్వాహకులు అంగరంగ వైభవంగా గణనాథుని వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ,నియోజకవర్గస్థాయి ,ప్రజాప్రతినిధులు నాయకులు ,వైఎస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం.



పేద ప్రజల సంక్షేమానికి, అనారోగ్యాలతో ఆర్థికంగా చితికిపోయిన వారికి భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయనిది ఆర్థిక భరోసా కల్పిస్తోంది రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గ కార్యాలయంలో 05 మంది లబ్ధిదారులకు 08 లక్షల 45 వేల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందరి సంక్షేమం కోసం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీలో లేని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఈ సాయం అందుతుందన్నారు. విద్యా ,వైద్య, వ్యవసాయ రంగాల్లో ఈ ప్రభుత్వం ఆచరణాత్మక, సంస్కరణతో కూడిన పాలనను అందిస్తోందన్నారు. విలేజ్ క్లినిక్ , కుటుంబ వైద్యుని విధానంతో ఇంటికి వైద్యులు వెళ్లి ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ విధానం ద్వారా దీర్ఘకాలిక, సాయంక్రమిక వ్యాధుల నుంచి విముక్తి లభించే అవకాశం ఉందన్నారు. పేద ప్రజలకు ,దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న వారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# ఇక పేపర్ పెన్నులు

గుంటూరు, సెప్టెంబర్ 24 :బాల్ పెన్, రేనాల్డ్స్ పెన్, ఇంక్ పెన్... ఇలా ఎన్నో పెన్నులు చూసుంటాం. కానీ మొలకెత్తే పెన్ చూశారా..? మొలకెత్తే పెన్నులు కూడా ఉంటాయా..? అన్న సందేహం వస్తోంది కదూ. ఇది ఏపీ ప్రభుత్వం చేసి చేపెడుతున్న చమత్కారం. పర్యావరణ పరిరక్షణ కోసం పేపర్ పెన్నులను తయారు చేయిస్తోంది ఏపీ ప్రభుత్వం. ఈ పెన్నులతో చక్కగా రాసుకోవచ్చు. ఆ తర్వాత వాటిని పెరట్లో నాటితే.. మొక్కలు మొలకెత్తుతాయి కూడా. ఇదెక్కడి విడ్డూరం అనిపిస్తోందని కదూ. పర్యావరణానికి ఇలాంటి పెన్నులే మంచివంటోంది ఏపీ ప్రభుత్వం. పెన్నులను తయారు చేయించడమే కాదు... ప్రయోగత్మంగా అమల్లోకి కూడా తెచ్చేసింది. ప్లాస్టిక్ వల్ల పర్యావరానికి ఎంత చెడ జరుగుతుందో అందరికీ తెలిసిందే. ప్లాస్టిక్ భూమిలో కలిసి పోవాలంటే.. వందల సంవత్సరాలు పడుతోంది. దీని వల్ల... చెత్త పేరుకుబోయి వాతావరణం కాలుష్యం అవుతోంది. అందుకే సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాయి ప్రభుత్వాలు. ఏపీలోనూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, వినియోగంపై నిషేధం విధించింది రాష్ట్ర ప్రభుత్వం. అయితే.. ప్లాస్టిక్‌తో తయారయ్యే పెన్నుల పరిస్థితి ఏంటి..? స్కూళ్లు, ప్రభుత్వ ఆఫీసులు, బ్యాంకులు... ఇలా చాలా చోట్ల పెన్నుల వినియోగం ఎక్కువ. అయిపోయిన పెన్నులను ఎక్కడపడితే అక్కడ పడేస్తుంటారు. దాని వల్ల కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో పేరుకుపోతున్నాయి. మట్టిలో కలవలేక... అలాగే మిగిలిపోతున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారం కనుగొంది ఏపీ ప్రభుత్వం. పర్యావరణానికి హానికలిగించని పెన్నులను తయారు చేయిస్తోంది. పేపర్ పెన్నులు.. వీటిని ఎలా తయారు చేస్తారు? వీటి వల్ల ఉపయోగాలు ఏంటి..? అంటే... పేపర్ పెన్నులను కాగితం పొరలతో తయారు చేస్తారు. వాటికి క్యాప్‌ను కూడా మందపాటితో రూపొందిస్తారు. వీటి వల్ల.. పర్యావరణానికి హాని కలగదు. భూమిలో ఇట్టే కలిసిపోతాయి కూడా. అంతేకాదు... ఆ పెన్నుల వెనుక భాగంలో అమర్చిన చిన్న గొట్టంలో... నవ ధాన్యాలు, బీన్స్, సన్‌ఫ్లవర్, మెంతులు, వివిధ దినుసులు, పూల మొక్కల విత్తనాలు అమర్చుతున్నారు. పెన్నును వాడేసిన తర్వాత ఇంటి పెరట్లోనో, రోడ్డు పక్కన మట్టిలోనో పారవేస్తే... పెన్ను భూమిలో కరిగిపోయి అందులోని విత్తనాలు మొలకెత్తుతాయి. ఇదేనండి పేపర్‌లో ఉన్న ప్రత్యేకత.ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా వందలు, వేల సంఖ్యలో పెన్నులను వాడి పారేస్తుంటారు. అలాంటి చోట్ల ఈ పేపర్ పెన్నుల వినియోగం పెరిగితే... అది పర్యావరణ హితమే కదా. అందుకే పేపర్ పెన్నుల తయారీ, వినియోగంపై దృష్టి పెట్టింది ఏపీ ప్రభుత్వం. పేపర్ పెన్నుల ఉత్పత్తిదారులకు ఆర్డర్ ఇచ్చి తయారు చేయిస్తోంది. బల్క్ ఆర్డర్లపై తయారు చేస్తున్న ఈ ఎకో ఫ్రెండ్లీ పెన్నును 20 రూపాయలకే కొనుగోలు చేయవచ్చు. ముందుగా... విద్యాశాఖలో ప్రయోగాత్మకంగా పర్యావరణ అనుకూల పెన్నుల వినియోగాన్ని అమల్లోకి తెచ్చింది ఏపీ ప్రభుత్వం.

# రాష్ట్ర ప్రజల్లో ఓటు లేదు..... కేంద్రంలో అధికారం ఉంది



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి :చంద్రబాబు ని జైలు కు పంపడం బీజేపీ కి తెలిసే జరిగిందని రాష్ట్రం లో చర్చ జరుగుతున్న సంగతి బీజేపీ కి తెలిసిందే. అయినా పవన్ కళ్యాణ్ స్థాయి లో బీజేపీ స్పందించకపోవడం తో ఈ విషయం ఇంకా బలపడింది. పవన్ కళ్యాణ్ స్పందించిన తీరు ఆయన రాజకీయ భవిష్యత్ కు ఎంత ఉపయోగపడుతుంది అన్నదానికన్నా.... రాష్ట్ర భవిష్యత్ కు ఉపయోగపడుతుంది. నిజానికి రాష్ట్రం లో నిర్ణయాత్మక ఓట్లు వున్నది తెలుగుదేశం, వైసీపీ లకే. ఈ రెండు పార్టీ లలో ఏదోవొకటి దెబ్బతింటే గాని మరోపార్టీకి ఓటు బ్యాంకు రాదు. గత ఎన్నికల్లో తెలుగుదేశం దారుణంగా ఓడినా వచ్చే ఎన్నికల్లో ఏకపక్షంగా తెలుగుదేశాన్ని గెలిపించుకోవడానికి సిద్ధపడుతున్నారేగాని బీజేపీ అన్నది ప్రజలు ఆలోచించడం లేదు. ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ బాగా గ్రహించి ఉండవచ్చు. కేంద్రంలో అధికారం ఉందన్న బలమే తప్ప జగన్ ప్రజావ్యతిరేక విధానాల పై బీజేపీ దాని స్థాయి లో పోరాడలేకపోతోంది. తెలుదేశం పార్టీని దెబ్బతీసినా వస్తున్న లాభం ఏది లేదని బీజేపీ గ్రహించి తమ వ్యూహాన్ని వైసీపీ మీదకు మార్చినా ఆశ్చర్యపడనక్కరలేదు. వైసీపీ పాలనని, జగన్ ని విమర్శలు చేస్తే పోలీస్ చర్యలుంటాయని రాష్ట్రం లో అందరికి తెలుసు. ప్రజల్లో సామూహిక భయం ఉంది. ఈ పరిస్థితి లో ప్రతిపక్షాలు ప్రజలకు అండగా నిలవాలి.... నిలవని పార్టీ ప్రజల కు దూరం కాక తప్పదు. పార్టీల కన్నా ప్రజలపై భాధ్యత పెరిగిందని ప్రజలు గ్రహించాలి... అదే రాష్ట్రానికి రక్ష.

# టవర్ క్లాక్ వద్ద రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ముస్లిం సోదరులు



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, సెప్టెంబర్ 24 (ప్రజాపాలన న్యూస్): టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగు తమ్ముడు ఆందోళనలను ఉధృతం చేశారు. గత 11 రోజులుగా చంద్రగిరిలోని టవర్ క్లాక్ సమీపంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, వినూత్న రీతులలో తమ నిరసనను తెలియజేస్తూ వైసీపీ ప్రభుత్వ తీరును ఖండిస్తున్నారు. అంతేకాకుండా చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన పార్టీ శ్రేణులంతా రోజువారిగా దీక్షలో పాల్గొంటూ సీఎం జగన్ నియంత పాలనను ఎండ కడుతున్నారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ శ్రేణులు.., టిడిపి అనుబంధ సంఘాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, ముస్లిం మైనారిటీ సోదరులంతా దీక్షలో భాగస్వాములై తమ అధినేతను వెంటనే విడుదల చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ముస్లిం మైనారిటీ సోదరులు రిలే దీక్షలో పాల్గొని, వైసీపీ ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. రాజకీయ కక్షలతోనే చంద్రబాబు నాయుడుని జగన్ సర్కార్ అక్రమంగా అరెస్టు చేయించిందని ఆరోపించారు. ప్రజా సేవకుడు చంద్రబాబు అని చెప్పిన ముస్లిం మైనారిటీ సోదరులు..,అన్ని సామాజిక వర్గాల శ్రేయస్సు కోసం ఆయన అనునిత్యం శ్రమించారని... ప్రస్తుతం ప్రజలంతా బాబు వెంటే ఉన్నారని, అక్రమ అరెస్టులు ఆయనను ఏమీ చేయలేవన్నారు. కక్ష సాధింపుతో చంద్రబాబును ఇబ్బంది పెడుతున్న వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ముస్లిం మైనారిటీ సోదరులు హెచ్చరించారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసే పార్టీకి గుణపాఠం తప్పదు.. :పులివర్తి సుధా రెడ్డి

భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసే ఏ పార్టీకైనా గుణపాఠం తప్పదని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అభిప్రాయపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్టును పార్టీలకతీతంగా స్పందిస్తున్న నేతలు, దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారంతా , తప్పుపడుతున్నారన్న విషయాన్ని గుర్తు చేశారు.

# చీపుర్లతో నిరసన తెలిపిన తెదేపా నేతలు



నరసాపురం, సెప్టెంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వైసిపి ప్రభుత్వం అవినీతి కేసులో ఇరికించి అక్రమంగా అరెస్టు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడుకు సంఘీభావంగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న నిరసన దీక్షలలో భాగంగా 14వ రోజు ఆదివారం నియోజకవర్గ తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ-టిడిపి కార్యవర్గ సభ్యులు రిలే నిరసన దీక్షలో పాల్గొన్నారు. శాసనమండలి మాజీ చైర్మన్, తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెక్కంటి సుబ్బారావు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి పాల్గొని ఈ నిరసన దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఏ షరీఫ్, పొత్తూరి రామరాజులు మాట్లాడుతూ 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి సుమారు 40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో చంద్రబాబు నాయుడు ఏనాడు అవినీతికి పాల్పడలేదని ఆయన నిప్పులా బ్రతికారని అన్నారు. ప్రజలలో చంద్రబాబు నాయుడుకు ఉన్న ఆదరణ జీర్ణించుకోలేని ముఖ్యమంత్రి జగన్ కుట్రతో చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి వారు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. అనంతరం వారు పార్టీ నాయకులతో కలిసి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చీపుర్లు చేతబట్టి రోడ్లు ఊడ్చి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, జోగి పండు, తాడివాడ రమేష్ బాబు, బర్రె మురళి, సంకు భాస్కర నాయుడు, కొలచన పద్మ, తిరుమాని శశిదేవి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఎమ్మెల్యే జలదీక్ష.



ఉండి, సెప్టెంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ చంద్రబాబుకు సంఘీభావం తెలియజేస్తూ ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు ఉండి నియోజకవర్గ కేంద్రం ఉండిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం కాలువలో జలదీక్ష చేపట్టి తన నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని, ఆయనపై అక్రమ కేసులు కొట్టివేయాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. ఈ నిరసన జలదీక్షకు సంఘీభావంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ మద్దతు తెలియజేశారు. నిరాహారదీక్ష శిబిరం నుంచి చివరి అరగంట ఎదురుగా ఉన్న కాలువలో జలదీక్ష చేపట్టి అక్కడే నిమ్మరసం ఇచ్చి దీక్షపరులను దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో తెలుగుదేశం, పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిట్టవరంలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం



నరసాపురం, సెప్టెంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలోని చిరు, పవన్ ఫ్యాన్స్ అసోసియేషన్ భవనంలో ఆదివారం చిట్టవరం, గొంది, కొత్త నవరసపురం, పాత నవరసపురం గ్రామాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నరసాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఆకన చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ ఆత్మీయ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఓట్ల తొలగింపులు, చేర్పులపై జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు అప్రమత్తంగా ఉండాలని ఏ విధమైన అవతవకలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఎన్నికలు ఏ సమయంలోనైనా రావొచ్చని అందరూ సంసిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. యువత పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో ముందుకు సాగాలని నాయకర్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బందెల రవీంద్ర, వాతాడి కనకరాజు, వలవల నాని, నిప్పులేటి తారకరామారావు, కోపల్లి శ్రీనివాస్, అయితం చిన్ని, ఇంటి మురళి, పోలిశెట్టి సాంబ, పసుపులేటి అభి, పొన్నమండ ముత్యాలరావు, పైడికొండల కృష్ణ, పోలిశెట్టి బాబీ, కర్రా శ్రీనివాస్, చల్లా హేమ, చెన్నంశెట్టి నాగు, మోకా శ్రీను, ఆళ్ళ బాబీ, పెదపాటి సత్యనారాయణ, కొల్లాటి ఏసురత్నం, అడ్డాల సత్యనారాయణ, ఆదిమూలం ఏడుకొండలు, ఆదిమూలం శ్రీను, దేవరపు బాబీ, ఆయా గ్రామాల అధ్యక్షులు, యువత అధ్యక్షులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ప్రభుత్వం అన్ని విధాల విద్యాబోధనకు చర్యలు తీసుకుంటుంది: నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట పట్టణంలోని మరియు పంచాయతీ పరిధిలోని సాంఘిక సంక్షేమ బాలికలు, బాలురుల హాస్టల్‌ను నరసరావుపేట నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం సందర్శించారు. నరసరావుపేట పట్టణంలోని రైల్వే ఫస్ట్ గేటు వద్ద మరియు లింగంగుంట పంచాయతీ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికలు, బాలురుల హాస్టల్‌ను గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ప్రభుత్వం అన్ని విధాల విద్యాబోధనకు చర్యలు చేపట్టిందన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్లో అదనపు మరుగుదొడ్ల మరమ్మత్తులు, నిర్మాణం మరియు వార్డెన్ విజ్ఞప్తి మేరకు పలు సమస్యలని వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట ఎంపీపీ, జడ్పిటిసి, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు, డైరెక్టర్లు వార్డు ఇన్చార్జిలు, పలువురు ప్రజాప్రతినిధులు పాఠశాల వార్డెన్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ వినాయకునికి 151 కొబ్బరికాయలు కొట్టిన గ్రామస్తులు





తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 24 (ప్రజాపాలన న్యూస్): అక్రమ కేసు లో అరెస్ట్ అయిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు విడుదల అవ్వాలని కడిగిన ఆణిముత్యంలా తిరిగి రావాలని కృష్ణాపురం గ్రామస్తులు 151 కొబ్బరికాయలు కొట్టి వినాయకునికి పూజలు చేశారు.

## మాజీ మంత్రి తనయుడు గాదె మధుసూదన్ రెడ్డి భారీ ర్యాలీ



బాపట్ల జిల్లా ప్రజపాలన 24 : ఆదివారం మాజీ మంత్రి తనయుడు గాదె మధుసూదన్ రెడ్డి పర్యటన. ప్రతి ఇంట్లో సాధారణంగా ఆదివారం సందర్భంగా ఏదో ఒక ప్రత్యేక వంటకం తో ఆనందంగా భోజనం చేస్తారు. అదే విధంగా ఆ రోజు తమ అభిమాన నాయకుని కోసం పార్టీ క్యాడర్ తమ కుటుంబ సభ్యుడు కి తోడుగా అన్నట్లు ర్యాలీ పిట్టలవాని పాలెం మండలం నుండి నియోజకవర్గ కేంద్రం బాపట్ల వరకు సాగింది. ఈ క్రమంలో పలు వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోవు ఎన్నికలలో ఎటువంటి విఘ్నాలు లేకుండా జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అంతే కాకుండా తమ పై ఇంత అభిమానం చూపుతున్న ప్రతి నాయకుని కి, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నత్తిసత్తికి కళ్ళు చెవులు పనిచేయటం లేదు: డాక్టర్ కడియాల



పల్నాడు జిల్లా నరసరావుపేట సెప్టెంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి.)నత్తిసత్తికి కళ్ళు చెవులు పనిచేయటం లేద ని .డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు అన్నారు.ఆదివారం నరసరావుపేట లో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో 12వ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూచంద్రబాబు నాయుడు సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఎటువంటి అవినీతికి పాల్పడకుండా మచ్చలేని నాయకుడు అప్పటిలో NDA ప్రభుత్వం ఏర్పాటు చేసే క్రమంలో ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినా తాను తనకు రాష్ట్రమే ముఖ్యం .. హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు నాయుడు కారణం అంటూ నేడు ఐటి ఉద్యోగుల రోడ్లు ఎక్కుతున్నారు. నిన్న ఇక్కడ మన రాష్ట్రంలో ఒక మంత్రి మాట్లాడుతాడు "నత్తి సత్తి" అసలు siemens ఏ లేదంటాడు. నారా చంద్రబాబు నాయుడు త్వరలోనే గ్రహణం వీడిన చంద్రుడిలాగా బయటకు వచ్చి కొద్ది నెలల్లోనేఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతాడుఈ జగన్ రెడ్డి 30 సంవత్సరాలు సీఎం అని సంకల గుద్దుకుంటున్నాడు కానీ ఇతని మీద ఉన్న కేసులు విచారణ జరిగితే ఇతను 30 సంవత్సరాలు జైల్లో చి ప్పకూడదంటారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామ ప్రజలకు మంచినీటి సమస్యకు పరిష్కారం



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. :పాతవిరాపురం గ్రామంలో పైపులైను డ్యామేజీ కావడంతో గ్రామ ప్రజలకు మంచినీటికి చాలా ఇబ్బంది పడడంతో సర్పంచ్ గారితో గ్రామస్తులు చెప్పడంతో వెంటనే స్పందించి ఏర్పేడు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కిషోర్ రెడ్డి సూచనలతో, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో పైప్ లైన్ ను ఆదివారం రోజు సర్పంచ్ మంజుల పాత గుంట గురవారెడ్డి, కోదండరామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి, రెడ్డివారి మోహన్ రెడ్డి దామోదర్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## నేటి నుంచి 32వ నేషనల్ టెన్‌పిన్ బౌలింగ్ ఛాంపియన్‌షిప్




విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి:ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు బెంగళూరులో జరుగుతున్న 32వ నేషనల్ టెన్‌పిన్ బౌలింగ్ ఛాంపియన్‌షిప్ (టి.బి.ఎస్.ఐ)కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఒక మహిళ సహా 8మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని టీబీఎస్ఐ ప్రధాన కార్యదర్శి దిల్‌బిర్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టి.బి.ఎస్.ఐ.లో పాల్గొంటున్న క్రీడాకారుల్లో వర్షిత్ గుడివాడ, గౌతమ్ అభిలాష్ ఊసా, సాయికుమార్ తంగెళ్ళముడి, ప్రహ్లాద్ అమరా, పవన్ అంబుల, షేక్ అబ్దుల్ ముజీద్, ప్రవీణ్ తుంగల, మహిళల కేటగిరిలో సుమతి నల్లబంటు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారుల్లో మహిళా విభాగం నుంచి హాజరవుతున్న సుమతీ నల్లబంటు ఇప్పటికే మూడుసార్లు నేషనల్ ఛాంపియన్‌గా నిలిచారని తెలిపారు.

## మహిళా బిల్లు ఆమోదం పొందడం హర్షణీయం

**జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కన్నా రజని**



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: దశాబ్దాలుగా పార్లమెంటులో కునారిల్లుతున్న మహిళా బిల్లు ఎట్టకేలకు ఆమోదం పొందడం హర్షదాయకమని జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కన్నా రజని అన్నారు. ఆదివారం సత్తెనపల్లి నియోజకవర్గంలో బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు అధ్యక్షతన జరిగిన మహిళా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభలో పాల్గొన్న మరో అతిథి క్రిష్ణా-పెన్నా మహిళా రీజనల్ కో-ఆర్డినేటర్ పార్వతీనాయుడు మాట్లాడుతూ చట్ట సభల్లో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచాలన్న లక్ష్యంతో, మహిళా సాధికారతకు పట్టం కట్టాలన్న తలంపుతో ఎందరో చేసిన పోరాటాల ఈనాటికి ఫలప్రదమవ్వడం సంతోషదాయకం. మరో అతిథి పాకనాటి రమాదేవి మాట్లాడుతూ ఇప్పటికైనా అన్ని రాజకీయపార్టీల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని, ప్రాధాన్యతను పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రస్తుత నాయకుల కుటుంబ సభ్యులకు ప్రాధాన్యతనిచ్చి మహిళా బిల్లు మూల లక్ష్యాన్ని దెబ్బదీయకుండా, రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్న మహిళల్ని ప్రోత్సహించడంతో పాటు, రాజకీయాల్లోకి రావడానికి మహిళలు ఆసక్తి చూపేలా అన్ని రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. బిల్లు ఆమోదం పొందడానికి కృషి చేసి, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక సభలో పాల్గొన్న జనసేన వీరమహిళలు తమ సత్తాని చాటి, నారీ శక్తిని ఉపయోగించి వైసిపి రాక్షస పాలనను అంతమొందించి ఈ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తామన్నారు. జనసేన ప్రభుత్వం ఏర్పాటు అయ్యేవరకు విశ్రమించమని సదస్సు ప్రతిన బూనింది. మహిళా బిల్లు సందర్భంగా మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో జనసేనపార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు, జిల్లా పార్టీ కార్యదర్శి నిశ్శంకర్రావ్ శ్రీనివాసరావు, సం యుక్త కార్యదర్శి అంపిరాయని కళ్యాణ రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు, తోట నర్సయ్య, తాడువాయి లక్ష్మి, నాదెండ్ల నాగేశ్వరరావు, కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, జిల్లా కార్యవర్గ సభ్యులు, వీరమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా నాయకులను, సత్తెనపల్లి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిన మహిళల్ని సత్కరించారు.

## నల్లబెలూన్లతో నిరసన తెలిపిన తెదేపా శ్రేణులు



భీమవరం, సెప్టెంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు పట్ల నిరసన వ్యక్తం చేస్తూ భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలలో భాగంగా ఆదివారం భీమవరం మండల, పట్టణ తెదేపా నాయకులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ నిరాహారదీక్ష శిబిరాన్ని తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శి వెండ్ర శ్రీనివాస్, కృష్ణబలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు గంట త్రిమూర్తులు ప్రారంభించారు. నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఎటువంటి అవినీతి మచ్చలేని చంద్రబాబుకు మచ్చ అంటించాలని జగన్ ప్రభుత్వం అక్రమకేసులు బనాయించి అరెస్టుచేసి జైలుకి పంపడంపై రాష్ట్రవ్యాప్తంగా16 రోజుల నుండి నిరాహార దీక్షలు, నిరసనలు వెల్లువెత్తాయని అన్నారు. జగన్ ప్రభుత్వం కళ్లు తెరిచి ఇప్పటికైనా చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెంటే పార్థసారథి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలోని ఐటి ఉద్యోగులు కార్ల ర్యాలీతో రాజమండ్రిలో నారా భువనేశ్వరికి మద్దతు తెలపడానికి బయలుదేరగా ఏపీ పోలీసులు వారిని అడ్డుకోవడం దుర్మార్గమని అన్నారు. వెండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ అక్రమకేసుల నుండి సుప్రీంకోర్టు ద్వారా న్యాయం జరిగి త్వరలోనే చంద్రబాబు బయటకు వస్తారని అన్నారు. జగన్ అరాచక పాలనకు వ్యతిరేకంగా నల్ల బెలూన్లతో నిరసన తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం మండల తెదేపా అధ్యక్షుడు రేవు వెంకన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు, నాయకులు నసిమా బేగం, మాదాసు కనకదుర్గ, ఎండి. షబీనా, బీ.పద్మ, గంధం రాధ, నరహరశెట్టి రూపవాణి, వీరమల్లు సూరిబాబు, కొల్లాటి నరసింహస్వామి, చిక్కాల వెంకటేశ్వరరావు, తిరుమాని సూర్య, పొన్నాల నరసింహ స్వామి, బొమ్మిడి ధర్మరాజు, తిరుమాని నాగరాజు, బొడ్డు హరిచంద్ర, అంద్రజు వీర్రాజు, రేవు కొండయ్య, పంతం వెంకటసతీష్, కోళ్ల నాగబాబు, జంపన ధనరాజ్, లంకి చిన్ని, విజ్జురోతు రాఘవులు, భూపతిరాజు బుచ్చిరాజు, పాల శ్రీరామదాసు, చల్లబోయిన గోవింద్, పాల రామకృష్ణ, దొంగ వెంకటేశ్వరరావు, నేదునూరి గంగాధర్, నల్లం గంగాధర్, కోళ్ల సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## బాబు కోసం...మహా యాగం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 24 (ప్రజా పాలన ప్రతినిధి.)పల్నాడు జిల్లా, నరసరావుపేట నియోజకవర్గం,రొంపిచర్ల మండలం గోగులపాడులో చంద్రబాబు కోసం మహా యాగం. శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు , డాక్టర్ చదలవాడ అరవింద బాబు , మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ , డాక్టర్ కడియాల లలిత్ , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, నల్లపాటి రాము. ఈ సందర్భంగా డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ రెడ్డి నియంత పాలనను, కక్షా రాజకీయాలను కాలగర్భంలో కలిపేసే రోజు దగ్గర్లోనే ఉందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. స్కిల్ డెవలప్మెంట్ వ్యవహారంలో ఎలాంటి అక్రమాలు లేకపోయినా తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబుగారిని ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. జగన్ రెడ్డి ఈ రోజు చేపట్టే ప్రతి చర్యకు కాలం ప్రతీకారం తీర్చుకోబోతోంది. జగన్ రెడ్డిని మించిన నియంతలు కాలగర్భంలో కలిసిపోయారని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ మేరకు నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును నిరసిస్తూ.. రాష్ట్ర వ్యాప్తంగా 'బాబుతో నేను' పేరుతో రిలే నిరాహార దీక్షలు, యాగాలు మరియు సర్వమత ప్రార్థనలు చేపట్టారు. 42 సంవత్సరాలుగా రాజకీయాల్లో నీతి నిజాయితీతో గడిపిన చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టడం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అన్నారు. జగన్ రెడ్డి కుట్రలన్నింటినీ చంద్రబాబు ఛేధించుకుంటూ కడిగిన ముత్యంలా బయటకు రాబోతున్నారని పేర్కొన్నారు.

## అక్టోబర్ 8న జరిగే"పల్నాడు కవితోత్సవం" పోస్టర్ను ఆవిష్కరించిన నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 24 (ప్రజా పాలన ప్రతినిధి.): అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 8న స్థానిక టౌన్ హాల్ నందు 'పల్నాడు కవితోత్సవం'' జరుగును .ఈ కవితోత్సవంలో భాగంగా జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించబడును.ఈ కవితోత్సవానికి సంబంధించిన పోస్టర్ను నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆవిష్కరించడం జరిగిందని శ్రీ శ్రీ కళా వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండాల రాకేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు కళాక్షేత్రం నిర్వాహకులు పొన్నపాటి ఈశ్వర రెడ్డి గారు, అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ అధ్యక్షులు కాల్వ రవి, శ్రీ శ్రీ కళా వేదిక జిల్లా అధ్యక్షురాలు ఎస్ శాంతి బాయి, ఉపాధ్యక్షురాలు షేక్ సప్రున్నిస, అమర్, వైఎస్ఆర్సిపి నాయకులు ఖాదర్ బాషా, రాజా, వంశి తదితరులు పాల్గొన్నారు

## "బాబుకు తోడుగా" రిలే నిరాహార దీక్ష కార్యక్రమం 11వ రోజు



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారిని అన్యాయంగా,అక్రమంగా అరెస్టు చేసిన విధానాన్ని, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వ వైఖరిని ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు సత్తెనపల్లి పట్టణంలోని కన్నా గారి క్యాంప్ ఎట్‌లీస్ట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ "లీగల్ సెల్ " ఆధ్వర్యంలో చేపట్టిన 11వ రోజు "రిలే నిరాహార దీక్షలో" పాల్గొన్న మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ

## నిత్యం అధిక లోడులతో బాపట్ల పట్టణంలో ఇసుక తరలింపు



బాపట్ల జిల్లా ప్రజపాలన 24: బాపట్లలోప్రత్యేకత..అధికారుల కళ్ళకు గంతలు..నిత్యం అధిక లోడుతో పట్టణ ప్రాంతాలలో ఇసుక తరలిస్తూ 34 టన్నుల లోడుతో పట్టణంలో ప్రమాదాలకు గురి చేస్తూ ఏదేచ్ఛగా ఇసుక రవాణా జరుగుతున్న నేపథ్యంలో ఏ మాత్రం పట్టించుకోని అధికార యంత్రాంగం..ఏదైనా ప్రమాదం జరిగిన తరువాత ఎఫ్ఐఆర్ కట్టి చేతులు దులుపుకుంటున్న అధికారులు... బాపట్ల పట్టణ ప్రధాన కేంద్రంలో అధిక లోడుతో పైన పట్టాలు కప్పకుండ వెళ్తున్న ఇసుక లారీల కారణంగా అధికారులు ఎం చర్యలు తీసుకుంటారో లేక పోతే అటువంటి లారీలు ఆపితే మంత్రి,ఎంపి లాంటి నాయకులు ఆగ్రహ వ్యక్తనికి గురి అవుతారెమో అనే సందేహం బాపట్ల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.జిల్లా అవక ముందే స్థానికంగా ఉండే అధికారులు చర్యలు తీసుకునే వారని,ప్రస్తుతం జిల్లా కలెక్టర్,ఎస్పీ జిల్లా ప్రధాన కేంద్రంలో ఉంటున్న సమయంలో ఎటువంటి చర్యలు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు.

## గంటా కుటుంబం నుండి మరో క్రికెట్ ఆణిముత్యం



బాపట్ల జిల్లా ప్రజపాలన 24: ది ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభం అయిన 5జిల్లాల జోనల్ క్రికెట్ టోర్నమెంట్ కు బాపట్ల నుండి గంటా ఆదర్శ సాయి ను ఎంపిక చేసినట్లు అసోసియేషన్ సెక్రెటరీ గోపీనాథ్ రెడ్డి శనివారం ప్రకటించారు.టోర్నమెంట్ 24 వ తేదీ నుండి 29 వరకు కడప వేదిక గా జరుగుతాయి అని సెక్రెటరీ గోపీనాథ్ వెల్లడించారు.గంటా ఆదర్శ సాయి ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి అండర్ 19,25విభాగాలలో ఉత్తమ ప్రదర్శనను అందించి క్రికెట్ అభిమానుల చే ప్రశంసలు అందుకున్నారు.అలాగే సాయి తండ్రి గంటా అంజిబాబు బాపట్ల జిల్లా లో పలు విభాగాలలో క్రికెట్ టోర్నమెంట్ లు ఆడి మంచి క్రికెటర్ గా పేరు,ప్రక్యాతను సంతరించుకొన్నారు. అదేవిధంగా రాజికియాలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా,బాపట్ల జిల్లా అధ్యక్షుడిగా గంటా అంజిబాబు ప్రజా క్షేత్రంలో ప్రజల సమస్యల పై అలుపెరగని పోరాటం చేస్తున్నారు.అంజిబాబు కుమారుడు ఆదర్శ సాయి జోనల్ క్రికెట్ నుండి రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ క్రికెట్ స్థాయి కి ఎదిగి బాపట్ల జిల్లా ఖ్యాతిని గడించాలని బాపట్ల జిల్లా క్రికెట్ అభిమానులు,పలువురు అధికారులు,ప్రముఖులు గంటా కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు

## స్థానిక లైన్స్ క్లబ్ ఆఫ్ ఉచిత వైద్య శిబిరం



బాపట్ల జిల్లా ప్రజపాలన 24: స్థానిక లైన్స్ క్లబ్ ఆఫ్ బాపట్ల టౌన్ ఆధ్వర్యంలో ఏవివి హై స్కూల్ నందు ఉచిత వైద్య శిబిరము ఆదివారం నిర్వహించారు. సుమారు 300 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ : కమలాకర కొసరాజు ఎండి డిఎం కార్డియాలజీ, డి. దుర్గాప్రసాద్ ఎండి డిఎం న్యూరాలజీ, డాక్టర్ సజ్జ చెన్నకేశవరావు ఎంఎస్ఆర్తో పిడియాక్స్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు శిఖరం ఫణి రాజసైన్, సెక్రటరీ వై. ఉష రాణి, జి. శివరామకృష్ణ, లైన్ అలపర్తి శ్రీనివాసరావు క్యాంప్ కమిటీ చైర్మన్, గోపాలం రఘుపతిరావు, యజ్ఞ నారాయణ, బివిఎస్ శాస్త్రి, జి. సత్యనారాయణ, వంకాయలపాటి హరిబాబు, లక్కాకుల వెంకటరావు, బి. రాజేంద్రప్రసాద్, సిహెచ్. భాష, రజనీకాంత్, ఇక్కుర్తి శ్రీనివాసరావు, వివి శ్రీనివాసరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఈ రీమేక్ హిందీలో వర్కౌట్ అయ్యేనా?



ఇప్పుడు అన్ని ఇండస్ట్రీస్ లో కూడా రీమేక్ చిత్రాల మార్కెట్ పడిపోయింది. ఇది వరకు అంటే ఏమో కానీ ఇప్పుడు అన్ని భాషల సినిమాలు కూడా అందరికీ తెలిసిపోతున్నాయి. దీనితో ఓ రీమేక్ సినిమా అంటే ఇక అందులోని పెద్ద స్టార్ సినిమా అంటేనే జనం పెద్దగా ఆసక్తి చూపించట్లేదు. ఇది ఒక్క టాలీవుడ్ లోనే కాకుండా హిందీ మార్కెట్ లో కూడా ఇదే పరిస్థితి. ఇప్పుడు ఉన్న టైం లో ఓ రీమేక్ హిట్ అయ్యింది అంటే అది చాలా పెద్ద విషయం.అలా హిందీలో రీసెంట్ గా "భోళా" అయ్యింది. ఇది మరీ అంత పెద్ద హిట్ కాదు కానీ పర్వాలేదు అనిపించింది. కానీ ఇక మిగతా రీమేక్ చిత్రాలు అన్నీ హిందీ మార్కెట్ లో తేలిపోయాయి. మరి హిందీలో ఇలా ఉన్న రీమేక్ మార్కెట్ పరిస్థితిలో లేటెస్ట్ గా మరో రీమేక్ కి మళ్ళీ సన్నాహాలు అవుతున్నాయి. దర్శకుడు అట్లీ తెరకెక్కించిన తేరి కి రీమేక్ గా వరుణ్ ధావన్ హీరోగా కీర్తి సురేష్ మరియు వామిక గబ్బిలు హీరోయిన్స్ గా ఓ ప్రాజెక్ట్ ఇప్పుడు ప్రోగ్రెస్ లో ఉందని టాక్ మొదలైంది. అయితే ఈ సినిమాని అట్లీ హిందీలో నిర్మించనున్నాడు. అల్రెడీటీ హిందీ మార్కెట్ లో జవాన్ తో భారీ హిట్ అందుకున్న తాను ఇప్పుడు నిర్మాతగా హిందీలోకి వెళ్లబోతున్నాడు మరి ఈ సినిమాతో హిట్ అందుకుంటాడా లేదో చూడాలి.

## "దేవర" లో డైలాగ్స్ పై ఇంట్రెస్టింగ్ బజ్.!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్ పాత్రలో దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "దేవర" కోసం అందరికీ తెలిసిందే. మరి అనౌన్స్ చేసిన నాటి నుంచి ఈ సినిమాపై భారీ హైప్ నెలకొనగా ఈ సినిమా కోసం అయితే అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.మరి ఈ సినిమా షూటింగ్ కూడా ఇప్పుడు శరవేగంగా కంప్లీట్ అవుతుంది. అవ్వడానికి లేట్ గానే స్టార్ట్ చేసినా దీనికన్నా ముందు స్టార్ట్ చేసిన సినిమాల కన్నా ఫాస్ట్ గా ఇది కంప్లీట్ అవుతుంది. అయితే ఈ సినిమా విషయంలో ఓ ఇంట్రెస్టింగ్ బజ్ ఒకటి వినిపిస్తుంది. అసలు మామూలుగా ఎన్టీఆర్ అంటేనే పవర్ ఫుల్ డైలాగ్ డెలివరీ కూడా. మరి తనని అలాంటి డైలాగ్ లాంగ్ లెంగ్త్ అండ్ పవర్ఫుల్ డైలాగ్స్ చూసి చాలా కాలం అయ్యింది. మరి ఈ విషయంలో కొరటాల చాలా కేర్ తీసుకుంటున్నారని తెలుస్తుంది. ఎన్టీఆర్ పాత్ర కోసం తాను ప్రత్యేకంగా కొన్ని డైలాగ్స్ ని చాలా పవర్ ఫుల్ గా ఇంపాక్ట్ కలిగించేలా రాశారట. ఇక వీటిని ఎన్టీఆర్ తన మార్క్ డైలాగ్ డెలివరీ అండ్ సరికొత్త మాడ్యులేషన్ లో చెప్తే ఎలా ఉ ంటుందో చెప్పక్కర్లేదు. మరి ఈ విషయంలో మాత్రం ఎన్టీఆర్ ఫ్యాన్స్ కి అదిరే ట్రీట్ రాబోతుంది అని చెప్పాలి.

## గౌతమ్ మీనన్ స్టైక్స్ ఎగైన్



క్లాసిక్ చిత్రాల దర్శకుడిగా గౌతమ్ మీనన్ కి ఉన్న ఇమేజ్ అద్భుతమైనది. కానీ అతడు ఇటీవల రేసులో వెనకబడిన సంగతి తెలిసిందే. బహుభాషా చిత్రాల పేరుతో అతడు భారీ సెటప్ తో సినిమాల్ని ప్రారంభించినా అవన్నీ మిడిల్ డ్రాప్ అవ్వడం అభిమానులను నిరాశపరుస్తోంది. కొన్నేళ్ల క్రితమే చియాన్ విక్రమ్ కథానాయకుడిగా ధృవనక్షత్రం లాంటి భారీ చిత్రాన్ని ప్రారంభించారు గౌతమ్ మీనన్. ఈ సినిమా పూర్తి కావడం ఆలస్యమైంది. రిలీజ్ మరింత ఆలస్యమైంది. దీంతో ఫ్యాన్స్ నిరాశలో కూరుకుపోయారు. ఎట్టకేలకు గత కొంత కాలంగా విడుదలకు పెండింగ్‌లో ఉన్న ధృవ నచ్చతిరమ్ ఇప్పుడు నవంబర్ 24న థియేటర్లలో విడుదల కానుంది. ఆ మేరకు చిత్ర నిర్మాతలు అధికారికంగా రిలీజ్ డేట్ ని ప్రకటించారు. ఈ సినిమా ట్రైలర్ ఇప్పటికే రిలీజై ఆకట్టుకుంది. విక్రమ్ జాన్ అనే కాప్ పాత్రలో నటించారు. కొన్ని యాక్షన్ సన్నివేశాలు ఆసక్తిని కలిగిస్తున్నాయి. విడుదల తేదీని ప్రకటించే చిన్న వీడియోను కూడా మేకర్స్ విడుదల చేయగా ఇందులో చియాన్ ఎంతో స్టైలిష్ గా కనిపించారు. యుఎ సర్టిఫికేట్‌తో ఈ చిత్రం సెన్సార్ ఫార్మాలిటీస్‌ను పూర్తి చేసుకుంది. కార్తీ 2016లో ధృవ నచ్చతిరమ్ నిర్మాణం మొదలైంది. నిర్మాణ ఇబ్బందులతో సినిమా విడుదల చాలా సార్లు వాయిదా పడింది. ఎట్టకేలకు లైన్ క్లియరైంది. ధృవ నచ్చతిరమ్‌లో రీతూ వర్మ, పార్తిబన్, సిమ్రాన్, రాధిక శరత్‌కుమార్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఒండ్రాగా ఎంటర్‌టైన్‌మెంట్ – ఒరు ఊరిలే ఒరు ఫిల్మ్ హౌస్‌లు నిర్మిస్తున్నాయి. మనోజ్ పరమహంస, జోమోన్ టి జాన్, సంతాన కృష్ణన్, రవిచంద్రన్ సినిమాటోగ్రఫీ అందించగా, ఎడిటింగ్: ప్రవీణ్ ఆంటోని చేసారు. ఈ చిత్రానికి హారిస్ జయరాజ్ సంగీతం అందించారు.

## రష్మిక కెరీర్ నిలబడాలంటే.. ఆ రెండిటిపైనే ఆశలు



ఛలో సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్న బ్యూటీ రష్మిక. స్టార్ హీరోల సినిమాల్లో నటించి ఫుల్ క్రేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ.. పుష్ప లాంటి భారీ సక్సెస్‌తో పాన్ ఇండియా లెవల్‌లో నేషనల్ క్రష్‌గా మారిపోయింది. దీంతో బాలీవుడ్ బాట పట్టిన ఈ బ్యూటీ తెలుగులో సినిమాలు చేయడం తగ్గించేసింది. అయితే ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్ ఇండస్ట్రీని రూల్ చేస్తుందని అందరూ భావించారు. కానీ అది జరగలేదు. బోల్తా కొట్టింది. హిందీలో ఆమెకు చెప్పుకోదగ్గ స్థాయిలో హిట్స్ రాలేదు. అలానే ఆఫర్లు కూడా తగ్గిపోయాయనే చెప్పాలి. ఈ ముద్దుగుమ్మ నటించిన తొలి చిత్రం గుడ్ బై ఫ్లాప్ టాక్ సొంతం చేసుకోంది. సిద్ధార్థ్ మల్హోత్రాతో చేసిన మిషన్ మజ్ను సినిమా కూడా ఆడలేదు. ఇక ఆమె మూడో చిత్రం యానిమల్. తెలుగు డైరెక్టర్ సందీప్ వంగా తెరకెక్కించారు. ఈ యానిమల్ సినిమాపైనే రష్మిక ఆశలు పెట్టుకుంది. మరి ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. ఈ సినిమా రిజల్ట్‌పైనే ఆమె బాలీవుడ్ కెరీర్ ఆధారపడి ఉంది. ఇక తమిళంలోనూ ఆమె అంతగా సక్సెస్ కాలేదు. తొలి చిత్రం సుల్తాన్ అంత పెద్ద హిట్ కాలేదు. వారిసు కూడా ఆడలేదు. దీంతో ఆమెకు అక్కడ కూడా ఆఫర్లు తగ్గాయి. ఇక తెలుగులో ఆమె అల్లు అర్జున్ పాన్ ఇండియా మూవీ పుష్ప 2 ఒక్కటే చేస్తోంది. రవితేజ–గోపిచంద్ మలినేని సినిమాలో కూడా ఛాన్స్ అందుకుందని తెలిసింది. ఇక తన మాతృ భాష కన్నడపై ఆమె ఫోకస్ తగ్గించేసింది. అక్కడ ఎక్కువ సినిమాలు చేయట్లేదు. అంటే యానిమల్, పుష్ప 2 రిజల్ట్స్ పైనే ఆమె కెరీర్ డిపెండ్ అయి ఉంది. ఒకవేళ యానిమల్ పోయినా పుష్ప 2 హిట్ అవుతుందనే నమ్మకం ఉంది. కాబట్టి రష్మిక.. తన పాపులారిటీ దృష్టిలో పెట్టుకుని కథలను ఎంచుకుంటూ ఓ స్ట్రాటజీతో ఆఫర్లను అందుకోవడం ముఖ్యం. అప్పుడు కెరీర్‌లో మరింత ఉన్నత స్థాయి దిశగా ముందుకెళ్లే అవకాశం ఉంటుంది.

## 35 లక్షలు కాదు మూడు రెట్లు ఎక్కువిచ్చారు!



వినాయకన్ అలియాస్ వర్మ ఇప్పుడెంత ఫేమస్ అన్నది చెప్పాల్సిన పనిలేదు. జైలర్ విజయంతో వినాయకన్ పేరు మారుమ్రోగిపోతుంది. సాధారణ కమెడియన్ గామొదలైన వినయకన్ ఇప్పుడు మోస్ట్ వాంటెడ్ విలన్ గా మారిపోయాడు. మలయాళంలో చాలా సినిమాలు చేసాడు కానీ..తమిళ్ లో వచ్చిన గుర్తింపు మాత్రం చాలా ప్రత్యేకమైనది. మెయిన్ విలన్స్ పక్కన కామెడీ విలన్ గా నటించిన వినాయకన్ ఇప్పుడు మెయిన్ విలన్ గా మారిపోయాడు. కోలీవుడ్ లో చేసింది కొన్ని సినిమాలే అయినా టాలీవుడ్ లో మంచి గుర్తింపు దక్కింది. అనువాద రూపంలో అక్కడి సినిమాలు ఇక్కడికి రావడంతోనే సాధ్యమైంది. ఇకపై వినాయకన్ కి టాలీవుడ్ పిలిచి మరీ అవకాశం ఇస్తుందనడంలో సందేహం లేదు. నటుల్ని తయారు చేయడం కన్నా! తయారైన నటుడ్ని తీసుకోవడం ఈజీ అన్న లాజిక్ టాలీవుడ్ ఎక్కువగా ఫాలో అవుతుంది. అందుకే సొంత భాషల వాళ్లకి అవకాశాలివ్వడం కన్నా! పర భాష నటుల్ని తీసుకురావడంలో ముందుంటారు. కార్తీ ఆ సంగతి పక్కనబెడితే జైలర్ లో నటించిన నటీనటులందరికీ నిర్మాత కళానిధి మారన్ భారీ లాభాలు రావడంతో ముందు ఇచ్చిన పారితోషికాల కంటే మళ్లీ అదనంగానూ కొంత చెల్లించిన సంగతి తెలిసిందే. కొంత మందికి ఖరీదైన కార్లను సైతం బహుమతులుగా ఇచ్చారు. మరి వినాయకన్ ఈ సినిమాకి ఎంత తీసుకున్నాడంటే? మూడు రెట్లు అధిక పారితోషికం అందుకున్నారుట. తొలుత వినాయక్ ని 35 లక్షలే ఇచ్చారని ప్రచారం సాగింది.

## సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "స్కంద"



టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని ప్రధాన పాత్రలో, మాస్ యాక్షన్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ఎంటర్టైనర్ స్కంద. ఈ చిత్రం సెప్టెంబర్ 28, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ రిలీజ్ కానుంది. తెలుగు తో పాటుగా, హిందీ, తమిళం, కన్నడ మలయాళ భాషల్లో కూడా సినిమా రిలీజ్ కానుంది. ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు వారు ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఈ చిత్రం లో రామ్ సరసన యంగ్ బ్యూటీ శ్రీ లీల హీరోయిన్ గా నటిస్తుండగా, మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.